

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 24 డిసెంబర్ 2024 | 14 పేజీలు


# పేరుకే కార్పొరేషన్...
# గ్రామాల విలీనం లాభమా..?? నష్టమా..??




- కార్పొరేషన్ పరిధి పెరగడంతో అభివృద్ధి జరిగేనా..??
- పన్నుల భారంతో ప్రజలకు ఇబ్బందులు..??
- ఉపాధి హామీ కూలీల.. జీవనోపాధి కరువు..
- ధర్నాలతో నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

2లో



సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో
బోనాల వెంకటేష్

కరీంనగర్ కార్పొరేషన్ లో కొత్తగా మరిన్ని గ్రామాలను కలపడంతో.. పేరుకు మాత్రమే కార్పొరేషన్... అభివృద్ధి మాత్రం శూన్యం అన్న చందంగా ఉంది విలీన గ్రామాల పరిస్థితి... విలీన గ్రామాల అభివృద్ధి సంవత్సరాలు గడుస్తున్న ఏమి లేదని ..పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టుగా ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.కరీంనగర్ నగరం చుట్టుపక్కల గ్రామాలయిన చింతకుంట,కొత్తపల్లి, దుర్శేడ్, గోపాల్ పూర్,బొమ్మకల్,లక్ష్మి పూర్,మల్కా పూర్ లు కార్పొరేషన్ లో కలవడం ప్రజలు ఒకింత అసహనం,ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ ఆధారిత కుటుంబాలు, మధ్యతరగతి కుటుంబాలు అధికంగా ఉండే గ్రామాలను కార్పొరేషన్ కలవడంతో పన్నుల భారం గుదిబండల మారనుంది.

పోలీసు ఆరోగ్య భద్రతనా?..
# వద్దు వద్దు...

- కోట్లలో బిల్లులు పెండింగ్..
- ప్యాకేజీలో చికిత్సకు చెల్లించేది తక్కువే.....
- అత్యవసర పరిస్థితుల్లో సైతం అందని చికిత్స..
- వైద్యం చేసేందుకు నిరాకరిస్తున్న ప్రైవేటు ఆసుపత్రులు..





సూర్య పెద్దపల్లి ప్రతినిధి

విశ్రాంతి అనేది లేకుండా ప్రజల రక్షణ కోసం నిత్యం కష్టపడే వాళ్లు పోలీసులు. పోలీసు ఉద్యోగం అంటే రోజులో కొన్ని గంటలే విధులు నిర్వహించడం కాదు. జీవితం సమాజానికి అర్పించడమే. సమాజ హితం కోసం, ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడేందుకు రాత్రి పగలు అని తేడా లేకుండా 24/7 కష్టపడే పోలీసుల ఆరోగ్యానికి భద్రత లేదు.అనుక్షణం వెంటాడే ఆపదను, ప్రమాదాలను గమనిస్తూ సవాళ్లతో సహజీవనం చేసే క్రమంలో వృత్తిపరమైన ప్రమాదాలు, ఒత్తిడి, ఆరోగ్య సమస్యలకు గురి అయి ఆసుపత్రి పాలైన వారి ఆరోగ్య భద్రత ప్రశ్నార్థకంగా మారింది.పోలీసులు వారి కుటుంబ సభ్యులు ప్రమాదాల బారిన పడినప్పుడు వారికి నగదు (మిగతా 2లో)

ప్రజావాణి సమస్యలకు
## సత్వర పరిష్కార మార్గం చూపాలి

- ప్రజావాణి ఫిర్యాదులు:36
- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



సూర్య జగిత్యాల ప్రతినిధి

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సము దాయం లోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ (లోకల్ బాడి) గౌతమ్ రెడ్డి తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా (మిగతా 2లో)


స్వదేశాగమన శుభాకాంక్షలు



విదేశీ పర్యటన పూర్తి చేసుకొని
ఎల్లారెడ్డిపేటకు విచ్చేస్తున్న పిఎసిఎస్ చైర్మన్
గుండారపు కృష్ణారెడ్డి
గారికి
స్వాగతం సుస్వాగతం

# పేరుకే కార్పొరేషన్...గ్రామాల విలీనం లాభమా...?? నష్టమా..??

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గ్రామాల విలీనంతో ఆ గ్రామానికి జరిగే లాభం ఏ మాత్రం లేదని... కేవలం ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోవడానికి గ్రామాలను విలీనం చేస్తున్నారని ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలియజేస్తున్నారు. పట్టణంలో ఉండే ఆర్థిక పరిస్థితులు, గ్రామాల్లో ఉండే ఆర్థిక పరిస్థితుల మధ్య వ్యత్యాసం విభిన్నంగా ఉంటాయని పన్నులు చెల్లింపులుతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద వందలాది కుటుంబాలు వుండడం.. కార్పొరేషన్లో ఆ గ్రామలు కలవడంతో వారి యొక్క ఉపాధి కోల్పోనున్నారు. తద్వారా వందలాది కుటుంబాలు రోడ్డున పడతాయని పలువులు విచారణ వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో స్థానిక సర్పంచులు, వార్డు సభ్యులు, ఎంపీటీసీ , జెడ్పీటీసీ సభ్యుల సహకారంతో అభివృద్ధి పనులు ,ఇతర ప్రభుత్వ పనులు చేసుకొనుటకు సులభతరంగా ఉండేది .ఇప్పుడు గ్రామాలు కార్పొరేషన్లో కలవడం వలన రెండు మూడు గ్రామాలు కలిపి ఒకే కార్పొరేటర్ ఉండడంతో అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారం ప్రశ్నార్థకంగా మారనుంది.రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా గ్రామ సభ నిర్వహించకుండా ఏకపక్షంగా దొడ్డి దారిన గ్రామాలను కరీంనగర్ కార్పొరేషన్ లో విలీనం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని.. ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ కార్పొరేషన్ లో విలీనం కావడం వల్ల ఉపాధి హామీ కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని దాదాపు 1000 మంది కుటుంబాలు రోడ్డు మీద పడే పరిస్థితి ఏర్పడుతుందని అదేవిధంగా ఇంటి టాక్స్ పెరగడం, అభివృద్ధి విషయంలో కూడా పూర్తిగా వెనుకబడి అభివృద్ధి కుంటుపడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .మరోపక్క రియల్ ఎస్టేట్ పెరిగి సామాన్యులు భూమి కొనలేని పరిస్థితి ఉంది.ఇప్పటికే గతంలో విలీనమైన గ్రామాలను పట్టించుకోకుండా అక్కడున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురై అనేక సమస్యలతో సతమవుతావుతున్నారని.. వారికే సరైన నిధులు లేక ఇబ్బందులు పడతూ ఉంటే కొత్తగా మరిన్ని గ్రామాలను కరీంనగర్లో కలపడం మూలంగా మరింత అభివృద్ధి కుంటుబడి మరి ప్రజల తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజల అభిప్రాయాలు తెలుసుకోకుండా గ్రామ సభ నిర్వహించకుండా ప్రజల సమస్యల పట్టించుకోకుండా తీసుకున్నటు వంటి ఈ నిర్ణయం ప్రజా వ్యతిరేకమైనదని... ప్రజల పక్షాన ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలి తప్ప ప్రజలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాలకు వ్యతిరేకంగా ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించవలసి వస్తుందని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# పోలీసు ఆరోగ్య భద్రతనా?..వద్దు వద్దు...

(మొదటి పేజి తరువాయి)

రహిత చికిత్స అందించేందుకు ఆరోగ్య భద్రత అనే పథకంను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అయితే ఇందుకుగాను వారి వేతనం నుండి నెలకు రూ.200 నాన్ రిఫండ్ కింద కట్ చేస్తుంది. అయినప్పటికీ వారికి ప్రమాద పరిస్థితులలో ఉచిత వైద్య సేవలు అందడం లేదు. ఆరోగ్య భద్రత నుంచి ఆసుపత్రులకు రావలసిన వందల కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉండడంతో ప్రైవేటు ఆసుపత్రుల యజమాన్యాలు ఈ పథకమును అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు తెలుస్తుంది. పోలీసులు వారి కుటుంబ సభ్యులు వైద్యం కోసం ఆసుపత్రికి వెళితే ఆరోగ్య భద్రతనా... చికిత్స చేయం...అంటూ నిర్ధాక్షణంగా బయటకు పంపిస్తున్నారు. ప్రాణాపాయ పరిస్థితుల్లో కూడా వైద్య సేవలు అందకపోవడంతో పోలీసు కుటుంబాలు ఆందోళన చెందుతున్నారు.

## ప్యాకేజీలో చెల్లించేది తక్కువే..

ప్రభుత్వం రూపొందించిన జాబితాలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 160 సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో పోలీసు ఆరోగ్య భద్రత పథకం అమలులో ఉంది. ఆరోగ్య భద్రత ప్యాకేజీ లో చేసిన వివిధ శాస్త్ర చికిత్సలకు ప్రభుత్వం చెల్లించేది కూడా తక్కువే అని దాంతో తాము వైద్య సేవలు అందించలేమని ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యాలు చెబుతున్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సుమారు 20 సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో ఆరోగ్య భద్రత ప్యాకేజీ కింద వైద్య సేవలు అందిస్తున్నారు.ఇందులో ఉన్న కొన్ని ఆసుపత్రులలో పోలీసులకు, వారి కుటుంబ సభ్యులకు అందించిన వైద్య సేవలకు గాను ఆ ఆసుపత్రులకు రావలసిన బిల్లులు పెండింగ్ లో ఉండడం ద్వారా వైద్యం అందించేందుకు నిరాకరిస్తున్నారు.పెద్ద పెద్ద శస్త్ర చికిత్సలు, గుండె, కిడ్నీ వంటి తీవ్రమైన వ్యాధుల, తీవ్రవాయు కాలుష్యంలో ట్రాఫిక్ విధులు నిర్వహించే పోలీసులు శ్వాసకోశ, ఊపిరితిత్తుల, క్యాన్సర్ వంటి ప్రమాదాల బారిన పడ్డప్పుడు చికిత్స చేయించుకుని బిల్లులు కట్టే పరిస్థితి లేకపోవడంతో పోలీసు కుటుంబాలు ఆవేదన చెందుతున్నారు . ప్రభుత్వం ఆరోగ్య భద్రత ప్యాకేజీలో మరిన్ని ఆసుపత్రులను చేర్చి పోలీసులకు, వారి కుటుంబ సభ్యులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# నియోజకవర్గంలో విద్యా వ్యవస్థ కోసం కృషి చేస్తా

## - చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం

**సూర్య గంగాధర**



చొప్పదండి నియోజకవర్గం లో విద్యా వ్యవస్థ కోసం కృషి చేస్తానని చొప్పదండ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర బీసీ గుర ుకుల పాఠశాలలో నీటి సమస్య ఉందని స్కూల్ ప్రిన్సిపల్ తన దృష్టికి తీసుకు రాగానే తక్షణమే స్పందించి బోర్వెల్ పంపించి వేయించి నట్లు తెలిపారు. సోమవారం బోర్ వెల్ నీటిని ప్రారంభించారు. విద్యార్థుల నీటి సమస్య తీర్చారు. విద్యార్థులు,అధ్యపకులతో మాట్లాడి హాస్టల్ పరిస్థితులు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు గురుకుల హాస్టళ్ల సమస్యలు ఎక్కడికక్కడే ఉంచారని అన్నారు. నియోజకవర్గంలో విద్యా వ్యవస్థ మెరుగుకోసం పాటు పడతామని , హాస్టళ్లలో ఎలాంటి సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు, గంగాధర సింగిల్ విండో వైస్ ఛైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,రామిడి రాజిరెడ్డి ,రోమాల రమేష్, వొడ్నాల యగ్నేష్, దోర్నాల శ్రీనివాసరెడ్డి, సత్తు కనకయ్య,జాగిరపు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మల్టీపర్పస్ పార్క్ కు దివంగత భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పేరును పెట్టాలని కలెక్టర్ వినతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నగరంలోని మల్టీపర్పస్ పార్క్ కు దివంగత భారత మాజీ రాష్ట్రపతి, మిసైల్ మ్యాన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పేరును పెట్టాలని జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో నగరపాలక సంస్థ ఎంఐఎం పార్టీ కోఆప్షన్ సభ్యురాలు రాఫియా సుల్తానా వినతి పత్రం సమర్పించారు. ఈ సంధ ర్భంగా వారు నగరంలోని ముకరంపుర ప్రాంతంలో ఆధునిక హంగులతో నూతనంగా నిర్మించిన మల్టీపర్పస్ పార్క్ త్వరలో ప్రారంభం కాబోతుంది. ఈనేపథ్యంలో భారత మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త, దేశానికి ఎన్నో శాస్త్ర వైజ్ఞానిక పరికరాల అందించిన మహొాన్నతుడు, భారతదేశ ఘన కీర్తిని, విశ్వం నలుమూలల చాటేలా జాతీయ త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించిన మహనీయుడు, మిసైల్ మ్యాన్ దివంగత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పేరును పెట్టాలని నేను ఎంఐఎం పార్టీ కోఆప్షన్ సభ్యురాలిగా విజ్ఞప్తి చేశారు. భారత మాజీ రాష్ట్రపతి దివంగత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పేరు పెట్టడంతో.. భవిష్యత్ తరాలకు ఆయన సేవలు దేశానికి ఏవిధంగా ఉపయోగపడ్డాయో తెలుస్తుంది. ఆయన దేశానికి చేసిన సేవలకు గుర్తిం పుగా చిరస్థాయిగా, చిరస్మరణీయంగా ఆయన పేరును నిలబెట్టాలని కోరారు.



# మైనర్ బాలునిపై అత్యాచారం చేసిన నిందితుడికి 20 సంవత్సరాలు జైలు శిక్ష,

## - 2000 రూపాయల జరిమానా

**సూర్య జగిత్యాల**

మైనర్ బాలుడిపై అత్యాచారం కేసులో నిందితుడు గోగుల సాయికుమార్కు జగిత్యాల ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు జడ్జి నీలిమ 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ 2000 జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు చెప్పారు. మల్లాపూర్ మండలం సిరిపూర్ లో నిందితుడు గోగుల సాయికుమార్, గ్రామానికి చెందిన మైనర్ బాలుడిని మామిడికాయలు తెచ్చుకుందామని చెప్పి గ్రామ శివారులోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. ఈ ఘటనపై అప్పటి మల్లాపూర్ ఎస్సై డి. ప్రథ్వీధర్ కేసు నమోదు చేశారు.అప్పటి మెట్పల్లి సీఐ ఎం. రవికుమార్ నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. కేసు విచారణలో సాక్షులను, శాస్త్రీయ ఆధారాలను సేకరించి కోర్టులో ప్రవేశపెట్టారు. ఈ కేసును సమర్థంగా నిర్వహించిన అప్పటి ఎస్సై పృద్వీధర్, మెట్పల్లి సీఐ ఎం. రవికుమార్ను, కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టి విచారణను నడిపించిన కోర్టు కానిస్టేబుల్ రంజిత్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

(మొదటి పేజి తరువాయి)

కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించ డంతో పాటు సమస్యల పరిష్కారా నికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారు లను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 36 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారు లను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, గౌతమ్ రెడ్డి, ఆర్డీవోలు,మధు సుధను, జివాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**సూర్య, వీణవంక**



ప్రమాదవశాత్తు గడ్డిలో పడి వృద్ధుడు మృతి చెందిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం..... మత్తమారి ఓదెలు(73) చల్లూరు గ్రామ శివారు లో గల వ్యవసాయ బావి వద్ద నీటి పైపులు అతికించడానికి మంట పెట్టడంతో ప్రమాదవశాత్తు ప్రక్కనే ఉన్న ఎండు గడ్డి పై నిప్పు రవ్వలు పడి మంటలు అంటుకున్నాయి. అనుకో కుండా ఓదెలు కాలు జారి మంటల్లో పడగానే బట్టలు, శరీరం సగ భాగం కాలిపోగా వెంటనే హాస్పిటల్ లో చేర్పించారు. ఆదివారం రాత్రి కరీంనగర్ లోని గుడ్ లైఫ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ చనిపోయాడు. భార్య మల్లమ్మ దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

# లాడ్జిలో అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

## - లాడ్జిలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి

## - ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్

**సూర్య ధర్మపరి:**



యజమానులు లాడ్జిలో అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని లాడ్జిలను సిబ్బందితో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని లాడ్జ్ లలో సీసీటీవీ కెమెరాలు, రిజిస్టర్ లను పరిశీలించారు. లాడ్జి నిర్వాహకులు విధిగా సీసీ కెమెరాలు, రిజిస్టర్ బుక్ మైంటైన్ చేయాలని సూచించారు. యాత్రికులు వద్ద నుండి ఆధార్ కార్డ్ తీసుకోని పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు. లాడ్జ్ లలో ఎలాంటి అసాంఘిక కార్యకలా పాలు జరిపినా వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని నిర్వాహకులను హెచ్చరించారు.

# ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పోలీస్ శాఖ ఉచిత ఆరోగ్య శిబిరం

- సుమారు 300 మందికి ఆరోగ్య పరీక్షలు
- ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్, ఐపిఎస్
- లింగన్నపేట (ఎర్ర షెలక తండా) ఉచితమెగా ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన

**సూర్య గంభీరావుపేట**

ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పోలీస్ శాఖ ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడానికి కమ్యూనిటి పోలీసింగ్‌లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విన్నూత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, అందులో భాగంగా జిల్లా కేంద్రానికి సుదూర ప్రాంతల్లో ఉండే ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సోమవారం గంభీరావుపేట మండలం లింగన్న పేట (ఎర్రషెలక తండా)లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అశ్విని హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్య అతిధిగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి సుదూర ప్రాంతాల్లో ఉండే ప్రజల శ్రేయస్సును దృష్టిలో




ఉంచుకుని వారికి సత్వరమే వైద్యం సేవలు అందించడమే లక్ష్యంగా ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేసి నిపుణులు అయిన డాక్టర్ల బృందం ఆధ్వర్యంలో కంటి, దంత, గైనకాలజిస్ట్, న్యూరో, జనరల్ ఫిజీషియన్, జనరల్ సర్జన్, అర్థోపెడిక్, పిల్లల వైద్య నిపుణులు, ఊపిరితిత్తుల వైద్య నిపుణులు ముందుగా వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం చికిత్సలు అందించడంజరిగిందని, ఆరోగ్య పరీక్షల అనంతరం అవసరమైన వారికి మెరుగైన చికిత్స కోసం పెద్ద ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు పోలీస్ సేవలు మరింత దగ్గర అవ్వడానికి పోలీస్ ఉన్నది ప్రజా భద్రత కోసమే అనే నమ్మకం కలగడం కోరకు కమ్యూనిటీ పోలిసింగ్‌లో భాగంగా వివిధ కార్యక్రమాలు చేయడం జరుగు తుందని అందులో భాగంగా గతంలో వీర్నపల్లి, రుద్రంగి మండల పరిధిలోని వివిధ గ్రామాల యువతకు స్పోర్ట్స్ కిట్స్, ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం చేశామని గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఎన్నో సౌకర్యాలు మెరుగుపడ్డాయని తల్లిదండ్రులు అందరూ తమ పిల్లలను చక్కగా చదివించుకుని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత చెడు మార్గాల వైపు మరలకుండా చూసుకునే బాధ్యత తల్లిదండ్రుల మీద ఉందని, గంజాయి అలవాటు పడిన వారి వివరాలు అందించాలని వారికి నిపుణులు అయిన వైద్య నిపుణుల చేత కౌన్సెలిం గ్ నిర్వహించడం జరిగిందన్నారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పటు చేసిన ఉచిత వైద్య శిబిరా నికి సహకరించి బారి ఎత్తున పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేపించుకున్న ప్రజలనుజిల్లా ఎస్పీ అభినందించారు. ఉచిత మెగా వైద్య శిబిరానికి పిలువగానే వచ్చిన ఎల్లారెడ్డిపేట్ అశ్విని హాస్పిట ల్ వైద్య బృందానికి జిల్లా ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞత లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశే ఖర్ రెడ్డి, సి.ఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్.ఐ శ్రీకాంత్, వైద్య నిపుణులు, గ్రామ ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.





# సాంస్కృతిక సారథి కళాకారుల సమీక్ష సమావేశం

- పాల్గొన్న సారథి చైర్మన్ డాక్టర్ జి వి వెన్నెల గద్దర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల సమీక్ష సమావేశం నూతన సారథి చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ జి వెన్నెల గద్దర్ నిర్వహించారు. హైదరాబాదులోని మాదాపూర్ కేంద్ర కార్యాలయంలో సోమవారం జరిగిన సమీక్ష సమావేశంలో సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ జి వి వెన్నెల గద్దర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా సాంస్కృతిక సారథి పనిచేస్తుందన్నారు. కళాకారులు సంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కళాకారుల జీతాల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రతినెల 10వ తారీఖు లోపు జీతాలు అందించే బాధ్యత తీసుకుంటారన్నారు.సారథిలో పనిచేస్తూ చనిపోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకునే దిశగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చా



రు. ఈ సందర్భంగా సారథిలో పనిచేస్తున్న పురుష కళాకారులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కొనసాగించే దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ప్రతి జిల్లాకు వెహికల్ సౌకర్యం అదేవిధంగా సౌండ్ సిస్టం సౌకర్యం కల్పించే దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ప్రతి సంవత్సరం సాంస్కృతిక సారథిలో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు స్త్రీ మరియు పురుషులకు రెండు అవార్డులు సారథి నుండి ఇవ్వడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, ప్రతి జిల్లా నుండి కళాకారులు యూట్యూబ్ ఛానల్ జిల్లాల వారీగా తెరిచి జిల్లాలో పనిచేస్తున్న సాంస్కృతిక సారాదుల ప్రదర్శనలు అందులో అప్లోడ్ చేయవలసిందిగా కోరారు. ఉద్యోగుల సాధారణ బదిలీలు 15 రోజుల్లో చేపడుతామని అన్నారు. ఆరోగ్యానికి సంబంధించిన మెడికల్ ఇన్సూరెన్స్ గురించి కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సారథిలో పని చేస్తున్న సమయంలో డ్రెస్ కోడ్ మరియు ఐడి కార్డ్స్ తప్పకుండా ధరించాలన్నారు. సాంస్కృతిక సారథులు పార్టీలకు ప్రచారం చేయొద్దని, ఒకవేళ ప్రచారం చేసినట్టుంటే వారిపై శాఖా పరమైన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా అన్నారు, ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు, జిల్లా టీం లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి, టీం లీడర్ పొత్తూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**సూర్య తంగళ్ళపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఇమ్మానుయేల్ చర్చ్ గ్రౌండ్ లో తెలంగాణ మైనార్టీ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆదేశాల



మేరకు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో తహసిల్దార్ జయంత్ కుమార్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,ఏఎంసీ చైర్మన్ వేల్మల స్వరూప తిరుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాల్గం ప్రవీణ్(టోనీ), జిల్లా పాస్టర్స్ ఉపాధ్యక్షులు జేమ్స్ రెడ్డి, వెంకట్ రెడ్డి,తంగళ్ళపల్లి మాజీ ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, మాజీ ఎంపీటీసీ బైర్నేని రాము, చెన్నమనేని ప్రశాంత్, మునిగెల రాజు, కాంగ్రెస్ నాయకులు, క్రిస్టియన్ పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాల ఆధ్వర్యంలో రైతు దినోత్సవ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**





రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదనీ వ్యవసాయం చేసి ఆహారాన్ని ముడి సరుకును పండించే వ్యక్తినే రైతు అని ప్రిన్సిపాల్ జిమోల్ అన్నారు.రైతు వ్యవసాయంలో నిమగ్నమై ఆహార పదార్థాల కోసం రేయింబవళ్లు శ్రమించి దేశానికి కూడుపెట్టే రైతే ప్రథమ పౌరుడని, ఎండ, వాన, చలికి తట్టుకొని దేశానికి వెన్నెముకల ఉండి తన జీవితాన్ని ధారపోస్తూఉంటాడని, తాను పండించిన పంటకు గిట్టుబాటు ధరను కల్పిస్తూ రైతుల బాగోగులకై ప్రత్యేక చట్టం తేవాలని కోరుతూ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, నారాయణ పాఠశాలలోని పిల్లలను పొలాలకు వెళ్లి రైతు ప్రాముఖ్యతను తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుమన్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రిస్మస్‌కు పిల్లల్ని పంపించండి

- సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ముందు నిరసన

**సూర్య వేములవాడ**

క్రిస్మస్ వేడుకలకు తమ పిల్లలను తీసుకువెళ్దామంటే గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తీసుకువెళ్లనివ్వడంలేదని వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్లో గల బోయినిపల్లి బాలుర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ముందు తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేశారు. బిసి సి సర్టిఫికెట్ ఉంటేనే క్రిస్మస్ వేడుకలకు పంపుతామని ఉపాధ్యాయులు చెప్తున్నారని మీడియాతో వాపోయారు. క్రిస్మస్ సెలవులపై ఇంకా అధికారుల ఆదేశాలు రాలేదని, విద్యార్థులను పంపడం కుదరదంటూ ఉపాధ్యాయులు పొంతన లేని సమాధానం చెబుతున్నారని వ్యాఖ్యానించారు. ఏడాదికి ఒకసారి వచ్చే క్రిస్మస్ వేడుకలకు తమ పిల్లలు ఎంతో సంతోషంగా తమతో పాల్గొనే విధంగా అధికారులు సెలవులు ఇవ్వాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

## పేదలకు ప్రభుత్వ పథకాలను అందజేయడమే లక్ష్యం

- మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ
- 48 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కుల అందజేత

**సూర్య ఇల్లంతకుంట**





కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా అర్హులైన పేదలకు లబ్ధి చేకూర్చాలన్నదే తమ లక్ష్యమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.సోమవరం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 48 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఆడపిల్లల తల్లిదండ్రులకు ఆర్థికంగా ఆదుకుంటున్నామన్నారు. ఈ పథకం ద్వారా రూ.1లక్ష 116ల సాయం వారి ఆర్థిక అవసరాలను కొంత మేరకు తీర్చగలుతున్నదని ఆయన చెప్పారు. ప్రభుత్వం అందించే సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎంఏ ఫారుఖ్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి.రాఘవ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య-మహేందర్ రెడ్డి, మాజీ ఎంపిపి వూట్కూరి వెంకటరమణారెడ్డి,పసుల వెంకటి, పార్టీ నాయకులు అంతగిరి వినయ్ కుమార్, ఎలగందుల ప్రతాప్, గుండ్రెడ్డి భరత్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్చరీ సబ్ జూనియర్ పోటీల నిర్వహణ

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో ఉమ్మడి కరీంనగ ర్



జిల్లా స్థాయి ఆర్చరీ సబ్ జూనియర్ పోటీలను అజ్మీర రాందాస్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ పోటీలలో కరీంనగర్,పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల బాల బాలికలు పాల్గొంటున్నారని,ఈ కాంపిటీషన్లో ఇండియన్ రౌండ్ 20 మీటర్లు, 30 మీటర్స్, రికర్వ్ 60-60 మీటర్లు, కాంపౌండ్ 50-50 మీటర్లు విభాగాలలో బాలబాలికలకు పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు.

# విశ్వశాంతిలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలందరూ రైతుల వేషధారణలో చూపరులను ఆకట్టుకున్నారు. వ్యవసాయంలో భాగమైన నేలను దున్నడం విత్తనాలు వేయడం నాట్లు వేయడం వంటి కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ దేశంలో రైతుల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ,దేశానికి రైతు వెన్నెముక లాంటివారు అని తెలపడంతో పాటు,ప్రతి యేటా డిసెంబరు 23న రైతు దినోత్సవంను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని అన్నారు. భారతదేశ 5వ ప్రధానమంత్రి భారతదేశపు రైతుల విజేతగా గుర్తింపుపొందిన చౌదరి చరణ్ సింగ్ పుట్టినరోజు సందర్భంగా ఈ జాతీయ రైతు దినోత్సవం నువ్ జరుపుకుంటున్నామని అన్నారు.చౌదరి చరణ్ సింగ్ చేసిన అనేక ఉద్యమాల వల్ల జమీందారీ చట్టం రద్దై, కౌలుదారీ చట్టం అమలులోకి వచ్చిందనీ, రైతులకు బ్యాంక్ ఋణాలు అందించే విధానము ప్రవేశపెట్టబడింది, రైతుల గురించి, వ్యవసాయరంగం గురించి అంతగా ఆలోచించి, వారి సమస్యల పరిష్కారానికి కృషిచేసిన చరణ్ సింగ్ సేవలకు గుర్తుగా ప్రభుత్వము చరణ్ సింగ్ జన్మదినోత్సవాన్ని జాతీయ రైతు దినోత్సవంగా ప్రకటించిందన్నారు.రైతు దినోత్సవం సందర్భంగా వ్యవసాయరంగంపై చర్చలు, సదస్సులు, క్విజ్ పోటీలు, శిక్షణా శిబిరాలు, ఎగ్జిబిషన్ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్, ఉపాధ్యాయులు మహేష్, రంజిత్, షారు, శృతి, సంజన, రజిత, మాధవి, శ్రీజ, సహస్ర, మమత తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్ పాఠశాలల్లో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**సూర్య జగిత్యాల**




జగిత్యాల పట్టణంలోని కృష్ణా నగర్, శివ వీధిలోని ఆల్ఫోర్స్ పాఠశాలల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పండుగల ద్వారా సంతోషం వెల్లివిరుస్తుందని, సోదర భావాన్ని పెంపొందించడం జరుగుతుందన్నారు. ఏసుక్రీస్తు శాంతికి చిహ్నమని, సుఖ సంతోషాలకు నిలయమని, వారు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించి సమాజంలో ఉత్సాహంగా, ఉల్లాసంగా ముందుకు సాగి ఉత్తమమైన జీవితాన్ని కొనసాగించాలని సూచించారు. ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల కృష్ణానగర్ ఆల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్, శివవీధి ఆల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్లో అల్ఫోర్స్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలలో శాంతాక్లాజ్‌ని పరిచయం చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్రైస్తవులు క్రమం తప్పకుండా వారు ప్రవేశపెట్టిన బోధనలను పాటించడం చాలా శుభ పరిణామమన్నారు. వారానికి ఒకసారి వారు చేపట్టే సామూహిక ప్రార్థనను లోక సంరక్షణకు చాలా ఉపయోగ పడే విధంగా ఉంటుందని కొనియాడారు. ఏసుక్రీస్తు జన్మించిన విధానం లోకానికే రక్ష లాంటిదని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన ఏసుక్రీస్తు జన్మవృత్తాంతం, వారు ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ బృందం, తల్లితండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా సభ్యురాలి అరెస్ట్

**- 31 తులాల బంగారు ఆభరణాలు స్వాదీనం**

**సూర్య జగిత్యాల**




జగిత్యాల జిల్లా కేంద్రంలోని పాత బస్ స్టాండ్ సమీపంలో ఈ నెల 16 న జగిత్యాల రూరల్ మండలం తక్కళ్లపల్లికి చెందిన మిట్టపల్లి జలజ బ్యాగు నుండి 38 తులాల బంగారు ఆభరణాలు దొంగిలించిన అంతర్ రాష్ట్ర ముఠా సభ్యుల్లో ఓ మహిళ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ తెలిపారు. సోమవారం డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మహారాష్ట్ర లోని నాగ్ పూర్ రామేశ్వరి టోలి ఏరియా కు చెందిన హత్గాడే కాంత, స్వప్న మిథున్ లాండే, హత్గాడే గుజాన, సంజన నాడేలు ముఠాగా ఏర్పడి బస్ స్టాండ్ ప్రాంతాల్లో దొంగతనాలు చేస్తుంటారు. అనంతరం నలుగురు నాలుగు దిక్కులకు విడిపోయి అంతా ఒక దగ్గర కలుసుకుని దొంగిలించిన సొత్తు పంచుకుంటారు. ఈ నెల 16 న జగిత్యాలలో బాధితురాలి బ్యాగులో నుండి 38 తులాల బంగారు ఆభరణాలు దొంగిలించి పరారయ్యారు. ముఠా సభ్యుల్లో ఒకరైన హత్గాడే కాంతాను దొంగిలించిన బంగారు ఆభరణాలు అమ్మాలని జగిత్యాలకు పంపించారు. సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను గుర్తించి నిఘా పెట్టిన పట్టణ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. మిగతా ముగ్గురు ముఠా సభ్యుల కోసం గాలిస్తున్నామని, వారిని కూడా త్వరలో పట్టుకుంటామని డిఎస్పీ తెలిపారు. అంతర్ రాష్ట్ర దొంగల ముఠా సభ్యుల్లో ఒకరిని పట్టుకుని దొంగిలించిన సొత్తులో 31 తులాల బంగారాన్ని రికవరీ చేసిన ఎస్ఐలు కిరణ్ కుమార్, మన్మధ రావు, గీత, సిబ్బందిని డిఎస్పీ అభినందించారు.

# సీఎంకు అల్లు అర్జున్ క్షమాపణలు చెప్పాలి

**- మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్**

**సూర్య మెట్‌పల్లి రూరల్**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సినీ నటుడు అల్లు అర్జున్ క్షమాపణ చెప్పాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ డిమాండ్ చేశారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన ఇమేజ్‌ను దెబ్బతిశారంటూ సీఎం వ్యాఖ్యలపై అల్లు అర్జున్ ఏదరు దాడి చేయడం తగదని వ్యాఖ్యనించారు.అస్పత్రి లో చికిత్స పొదుతున్న బాలుడు శ్రీ తేజ్‌ను పరామర్శించేందుకు తన లీగల్ టీం ఒప్పుకోలేదని అల్లు అర్జున్ అనడం హాస్యస్పదం అన్నారు. రేవతి కుటుంబంపై కనీస సానుభూతి కూడా అయన చూపించడం లేదని ఆవేదన వ్యక్తం చేసాడు. సంధ్య థియేటర్ వద్ద మంణించిన రేవతి కుటుంబానికి తక్షణమే కోటి రూపాయలు చెల్లిచాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా,మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్, నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్, ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్,మాజీ ఎంపీటీసీ బోరిగాం మహేష్,కాంగ్రెస్ నాయకులు మామిడి రాజశేఖర్ రెడ్డి, ఇప్పపల్లి గణేష్, బైండ్ల శ్రీకాంత్, తోగిటి నాగరాజు, ఎట్టెం మల్లేష్, సమీర్ సర్కార్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# నీరాజనం కవితా సంకలనం ఆవిష్కరణ

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల కళాశ్రీ సాహితీ వేదిక సామాజిక మాధ్యమ సమూహ ప్రధాన సభ్యురాలు కవయిత్రి నీరజ చంద్రన్ రూపొందించిన నీరాజనం కవితా సంకలనాన్ని సోమవారం రోజున తిరుమల స్వామి వారి సన్నిధిలో మాతృమూర్తులచే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశ్రీ సమూహ ప్రతినిధులు కళాశ్రీ గుండేటి రాజు, అయిత అనిత, లక్కారాజు శ్రీలక్ష్మీ, ఓదెల గంగాధర్, మాడిశెట్టి శ్రీనివాస్, పోపూరి మాధవి లత, నందిమల్ల మాధవి తదితరులు హర్షం వెలిబుచ్చారు.

# లేని చర్చిని ఉన్నట్టు చూపి నిధులు దుర్వినియోగం

**- అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన హిందూ సంఘాల నాయకులు**

**సూర్య జగిత్యాల**



లేని చర్చికి ప్రజా ప్రతినిధుల నుండి ప్రోసిడింగ్ కాపీలు తీసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ హిందూ సంఘాల నాయకులు సోమవారం జగిత్యాలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. జగిత్యాల జిల్లా రాయపట్నం గ్రామంలో లక్షట్ పేట్ కు చెందిన అవునూరి యేసయ్య అన్యమత ప్రచారం చేస్తూ బలవంతపు మతమార్పిడులకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని, గ్రామంలో లేనటువంటి చర్చి కొరకై ప్రజాప్రతినిధులను తప్పు ద్రోవ పట్టిస్తూ చర్చి నిర్మాణం కై ప్రొసైడింగ్ కాపీలను మంజూరు చేపించుకుంటు ప్రజలను ప్రజా ప్రతినిధులను మోసం చేస్తున్నడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అవునూరి యేసయ్యపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కొరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, హిందు వాహిని నాయకులు వేముల సంతోష్, జిట్టవేణి అరుణ్ కుమార్, గొల్ల శ్రీకాంత్, ముక్కెర అంజి, ముక్కెర నరేష్, పిట్టల భీమ్, గోపతి ఏంజిత్, కంద్రపు రమేష్, జోగనిపల్లి వెంకటేష్, అక్కల వేణు, గోపతి చంద్రయ్య పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సూర్య పెగడపల్లి**




సైబర్ నేరాల పట్ల యువతి యువకులు అప్రమత్తంగా ఉండాలని పెగడపల్లి ఎస్సై సిహెచ్ రవికిరణ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో సోమవారం సైబర్ మోసాలు మూఢనమ్మకాలు, సామాజిక రుగ్మతలు, ట్రాఫిక్ నియమాలు, నూతన చట్టాల పై విద్యార్థులకు పోలీస్ కళాబృందం చె అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రవి కిరణ్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల మాయలో పడి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లయితే తక్షణమే 1930కి ఫిర్యాదు చేయాలని, కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించినట్లయితే పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు. అవగాహన కార్యక్రమం పోలీస్ కళాబృందం చే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు రజిత, స్నేహ పాల్గొన్నారు.

# విద్యార్థిని అభినందించిన జిల్లా విద్యాధికారి

**సూర్య జగిత్యాల**



రాష్ట్ర స్థాయి జాతీయ గణితం టాలెంట్ పరీక్ష లో ఖాజీపురా ప్రభుత్వ ఉన్నత పాఠశాల సఫూర ఫాతిమా పదవ తరగతి విద్యార్థిని మూడవ బహుమతి నగదు రూ.2000 పొందిన పొందింది.ఈ సందర్భంగా సోమవారం జగిత్యాల జిల్లా విద్యా శాఖా కార్యాలయంలో జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము విద్యార్థిని అభినందించారు. అలాగే ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.ఏ.రహీమ్, సమీయొద్దీన్, డా.టి.శ్రీనివాస్, ఖతీబ్, ఫాయిమ్, రాజ్ కుమార్, అజీజ్‌తో పాటు అందరు సిబ్బంది కూడా డి ఈ ఓ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# నిరుపేద కుటుంబానికి చంద్ర సేన సహాయం

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని 21వ వార్డుకు చెందిన నిరు పేద కుటుంబ యజమాని మరణించగా దహన సంస్కారాలకు ఇబ్బంది పడుతుంటే చంద్ర సేన యూత్ సభ్యులు 12 వేల ఐదు వందల రూపాయలు సహాయం అందజేశారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు జెట్టి లక్ష్మణ్, బొడ్ల ఆనంద్, పింజారి హరీష్, ఇలియాస్, వాసు తదితరులు పాల్గొన్నారు.





# సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## - అట్టహాసంగా సింగరేణి డే ఉత్సవాలు - జీఎంలు నరేంద్ర, కొప్పుల

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు, ఎపిఏ జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. గరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి సంస్థ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల ఆధ్వర్యంలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఉదయం జి.యం.కార్యాలయంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకర రావు సింగరేణి పతాకావిష్కరణ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం క్రీడా ప్రాంగణం ఏరియా లోని వివిధ గనులు, విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ప్రారంభించి తిలకించారు. అంతేకాకుండా సాయంత్రం క్రీడా ప్రాంగణంలో నిర్వహించినటువంటి సభా కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, ఇతర అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి



అందరికీ పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ తెలంగాణలోనే ముఖ్య భూమిక పోషిస్తుందని, ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది మందికి జీవనోపాధి కల్పిస్తుందని అన్నారు. అంతేకాకుండా పరిసర ప్రాంతాల ప్రజల కోసం అనేక సామాజిక సేవా, పర్యావరణహిత కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువత కోసం వివిధ విభాగాల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ అవసరాల నిమిత్తం బొగ్గును వెలికి తీసి సరఫరా చేయడంతో పాటు, థర్మల్, సోలార్ విద్యుత్ కూడా ఉత్పత్తి చేయడం జరుగుతుందన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందరికీ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి ఏరియాలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన అధికారులను, ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఉత్తమ సేవా సభ్యులకు బహుమతులను అందజేశారు. స్థానిక కళాకారులు జానపద, సినీ గీతాలను ఆలపించారు. అంతేకాకుండా సింగరేణి ఉద్యోగులు, కళాకారులు, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, సేవా సభ్యులు జానపద, సినిమా గీతాల పై నృత్యాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. తదుపరి సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏరియాలో మహిళలకు నిర్వహించిన వివిధ ఆటల పోటీల, వెల్ బేబీ షో పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్. వెంకట రమణ, సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు, విజయలక్ష్మి వెంకటేశ్వర్లు, ఎస్వోటు జిఎంలు జి.రఘుపతి, బి.సత్యనారాయణ, అధికారులు పి.శ్రీనివాసులు, వై.విజయశేఖర్ బాబు, ప్రాజెక్టు అధికారులు కె.నాగేశ్వర రావు, జే.రాజశేఖర్, రాజేంద్రకుమార్, సుదర్శనం, వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు, సేవ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

**సూర్య, జూలపల్లి**

మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని భారస ఎస్సీ సెల్ మండల శాఖ అధ్యక్షులు సంకెళ్ల లక్ష్మీ నర్సయ్య పెద్దాపూర్ గ్రామ రైతులను శాలువాలతో సన్మానించి మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదని కెసిఆర్ హయాంలోనే రైతులు సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని అన్నారు. 2001 నుండి భారత మాజీ ప్రధాని చౌదరీ చరణ్ సింగ్ జయంతిని జాతీయ రైతు దినోత్సవం'గా నిర్వహిస్తున్నారు. రైతే దేశానికి వెన్నుముక అన్నదాత లేనిదే మనిషి లేడు. రైతు అహర్నిశలు కష్టపడితే తప్ప మనం తినే కంచం



లోకి అన్నం రాదు. అతివృష్టి, అనావృష్టి అనునిత్యం వెంటాడుతూనే ఉన్నా రైతు మాత్రం తన కష్టాన్ని వీడడు. రైతు ఆరుగాలం శ్రమించి పంటి పండించినా అది చేతికి అందుతుందనే నమ్మకం లేదు. అయినా సరే రైతులు మాత్రం కుంగిపోకుండా ఈ ఏడు కాకపోతే వచ్చే ఏడాది ప్రకృతి కరుణించకపోతుందా, పంట చేతికందకపోతుందా అనే ఆశావాదంతో జీవనం సాగిస్తున్నారు. దేశ ప్రధానిగా చరణ్ సింగ్ పనిచేసింది కొద్ది కాలమే అయినా... వ్యవసాయ రంగానికి విశేష కృషి చేశారు. రైతుల మేలు కోసం ఆయన ఎన్నో వ్యవసాయ చట్టాలను అమల్లోకి తెచ్చారు. అన్నదాతలను ఆదుకునే ఎన్నో పథకాలు అమలు చేశారు. చరణ్ సింగ్ రైతు బంధుగా పేరు తెచ్చుకున్నారు. చరణ్ సింగ్ సేవలకు గుర్తుగా ప్రభుత్వం ఆయన జన్మదినోత్సవం సందర్భంగా జాతీయ రైతు దినోత్సవంగా ప్రకటించింది. సన్మాన కార్యక్రమంలో రైతులు కొండపల్లి కృష్ణమూర్తి, ఉయ్యాల వెంకటేష్, మూడపల్లి బాలకృష్ణ, తోట వెంకటయ్య, కల్లెపల్లి అంజయ్య, గుండు చంద్రమౌళి, పెసరు రాజేశం, సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీలో పేరు, 'చేతి'కి అందేదెప్పుడు?

**- బ్యాంకు చుట్టూ తిరుగుతున్న రైతులు**
**- పట్టించుకునే నాధుడే కరువయ్యాడు?**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ కొందరు రైతులకు అందక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణం తీసు కున్న రైతుకు రుణమాఫీ వర్తిస్తుందని ప్రకటించారు. దీనిలో భాగంగా ఇప్పటికే మూడవ విడతల రుణమాఫీ లిస్ట్ వచ్చింది. పలువురు రైతులకు రుణమాఫీ జరిగింది. తిరిగి రుణాలు కూడా తీసుకున్నారు. కాగా రామగిరి మండ లంలో ఒక బ్యాంకులో



మొదటి లిస్టులో పేర్లు వచ్చాక, రైతులకు ఇప్పటికి రుణమాఫీ అందలేదు. సదరు బ్యాంకులో సుమారు 57 మంది రైతులకు రుణమాఫీ పేపర్ల మీద పేరు వచ్చినప్పటికీ, అకౌంట్లో జమ కాలేదు. లిస్టులో రుణమాఫీ వచ్చిన రైతులకు సంబంధించి అకౌంట్‌లు క్లోజ్ అవ్వడంతో, రుణమాఫీ డబ్బులు వెనుకకు వెళ్లినట్లు తెలిసింది. సదర్ బ్యాంక్‌లో ఒక అధికారి అకౌంట్‌ను క్లోజ్ చేశాడా! అవే క్లోజ్ అయ్యాయా! రైతులు క్లోజ్ చేసుకున్నారా! అనే విషయంలో ఎలాంటి క్లారిటీ లేదు. కొందరు రైతులు గత ఆరు నెలలుగా చెప్పులు అరిగేలా సదరు బ్యాంకు చుట్టూ తిరుగుతున్నారు. రేపు, మాపు అంటూ అధికారులు దాట వేస్తున్నారు. వ్యవసాయ అధికారులను అడిగితే మా దగ్గర ఎలాంటి పొరపాటు జరగలేదని సమాధానం చెబుతున్నారు. తిరిగి ప్రభుత్వానికి వెళ్ళిన రుణమాఫీ ఎప్పుడు వస్తుందో తెలియదని, తిరిగి రుణం తీసుకోండి అని అధికారులు పేర్కొంటున్నారు. పాతదే రుణమాఫీ కాలేదు... తిరిగి రుణం తీసుకుంటే పాత, కొత్తది కలిపి రెండింటికి వడ్డీ ఎందుకు చెల్లిస్తామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రుణం ఉండగా, తిరిగి రుణం ఇవ్వని, ఇవ్వమని చెప్పే అధికారులు, తిరిగి ఎలా రుణం ఇస్తారని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చొరవ చూపి రుణమాఫీ అయ్యేలా చూడాలని రైతులు కోరుకుంటున్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి అయ్యప్ప దేవాలయంలో శాశ్వత అన్నప్రసాదంలో భాగంగా ఉమ్మడి జిల్లా బీజేవైఎం మాజీ రాష్ట్ర నాయకులు కారుకూరి సుధాకర్ సోమవారం అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, అయ్యప్ప స్వాములు, నిర్దేష్, నితీష్, సదానందం, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా కృష్ణవేణి విద్యార్థుల ర్యాలీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో భారత దేశ 5వ ప్రధాని స్వర్గీయ చౌదరి



చరణ్ సింగ్ గారి 123 వ జన్మదిన పురస్కరించుకుని జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ముత్తారం మండలం లోని లక్కారం, మచ్చుపేట మరియు రామగిరి మండలం లోని బేగంపేట గ్రామాలలో విద్యార్థిని, విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కృష్ణవేణి విద్యార్థులు రైతులు చేసే కష్టం గురించి, రైతులు దేశానికి వెన్నెముక లాంటి వారు అని, వారు లేకపోతే మన పరిస్థితి ఎలా ఉంటుందో, వారు సాగు చేసే వివిధ రకాల పంటల గురించి చాలా బాగా వివరించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల. తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల. శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్‌లు అత్తే చంద్రమౌళి, మేడగొని. సతీష్, మాజీ ఎంపిటిసి పంజాల కుమార స్వామి, పాఠశాల డైరెక్టర్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో సంబరాలు

**- రైతులకు సన్మానం**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో రైతు దినోత్సవం సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప ఆధ్వర్యంలో సంబురాలు చేశారు. ఈ సందర్భంగా రైతులను మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప, వైస్ చైర్మన్ మల్లారెడ్డిలు రైతులను సన్మానించి అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో రైతులకు రుణమాఫీ, బోనస్ చెల్లించడం జరిగిందన్నారు. రాఘవపూర్ గ్రామానికి చెందిన రైతు మాట్లాడుతూ పత్తి ధర 7,119 పలికినందుకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ జిల్లా అధికారి ప్రవీణ్ కుమార్, మార్కెట్ సెక్రటరీ, అధికారులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అర్థిదారులు, కొనుగోలుదారులు, మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు, లేబర్ కార్డు ఉన్న కార్మికులకు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో మొదటి ప్రాధాన్యతగా ఇండ్లు కేటాయించాలని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి అన్నారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ...ెంక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కార్మికులు ఇండ్లు లేక ఎందరో ఉన్నారని, ఇల్లు నిర్మించే కార్మికులకే సొంత ఇండ్లు లేక అద్దె ఇండ్లలో ఉండే దుస్థితి ఏర్పడిందన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చే కూలీల వలన సొంత ఊళ్ళలో పని దొరకక వారి కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. భవన కార్మికులు నిర్మించే నిర్మాణాలతో సెస్ ద్వారా వచ్చే ఆదాయాన్ని వినియోగించుకునే రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల బాగోగులు చూసుకోవాలన్నారు. ఇల్లు కట్టుకోవడానికి సొంత భూమి ఉన్న నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు.

# ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ కి మరమ్మత్తులు

## - వ్యయం అంచనా సిద్ధం చేయాలని అధికారులకు - కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల రెవెన్యూ డివిజన్ పరిధిలోని పలు మండలాల్లో పంట పొలాలకు సాగునీరు అందిస్తున్న ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ మరమ్మతులకు కావలసిన వ్యయం అంచనాలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని తాటిపెల్లి, రేచపల్లి రంగపేట గ్రామంలోని ఎస్సారెస్పీ





కెనాల్‌లను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సోమవారం పరిశీలించారు. జగిత్యాల రూరల్ మండలంలోని తాటి పెల్లి ఎస్సారెస్పీ డి/53 కెనాల్, సారంగాపూర్ మండలంలోని రేచపల్లి 12/L1R, రంగాపేట్ 12/L కెనాల్లను ఆర్డీఓతో కలిసి పరిశీలించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ డి/53 కెనాల్ దెబ్బతిన్న డ్రాప్ట్ మరమ్మత్తులకు అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు.రేచపల్లి 12/LR, రంగపెట్ 12/L కెనాల్లకు పూడికతీత తీయడం కోసం అంచనాలు సిద్ధం చేయాలని ఈ జి ఎస్ అధికారులకు ఆదేశించారు. ఓటి ఆప్షెక్ ద్వారా జగిత్యాల జిల్లాలోని పలు మండలానికి 64,000 ఆయకట్ట వరకు రైతులకు సకాలంలో నీరు అందించాలని అధికారులకు సూచించారు. రేచపెల్లి కెనాల్ ద్వారా సారంగాపూర్ బీర్పూర్ మండలాలకు చివరి ఆయకట్టు వరకు కెనాల్ ద్వారా సాగునీరు అందుతుందని అన్నారు. రంగపేట కెనాల్ ద్వారా సాగునీరు రోళ్ళ వాగు ప్రాజెక్ట్ వరకు చేరుతుందని తెలిపారు.కలెక్టర్ వెంట, ఆర్డీవో మధు సూధన్, డి ఆర్ డి ఓ, రఘు వరుణ్, డి ఈ, ఎమ్మార్వో, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

## - సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్

**సూర్య-కోరుట్ల**

పేదలందరికీఇందిరమ్మ ఇళ్లను అందివ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం కోరుట్ల మున్సిపల్ కార్యాలయం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజా పాలన 6 గ్యారెంటీ పథకంలో ఇందిరమ్మ ఇల్లు పథకం ఒకటి అన్నారు, స్థానిక అధికారులతో ఇంద్రమ్మ ఇల్లు పథకంలోని ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వేలో ఇందిరమ్మ ఇల్లు రైట్ మార్క్ వేసిన, ఆన్లైన్ పేరు నమోదు కానీ వాళ్ళు అభ్యర్థులు ఎంతో మంది నిరుపేదలు ఉన్నారన్నారు.ప్రజా పాలనలో దరఖాస్తు పెట్టుకున్న వారిలో స్థలం ఉండి, ఆ కుటుంబం సభ్యుల్లో ఎవరి పేరు మీద



ఉన్న వారికి ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి, ఇందిరమ్మ ఇంటి నిర్మానికి 5 లక్షల రూపాయలు, అధిక సాయం ప్రకటించిన కానీ ఈ డబ్బులు ఇంటి నిర్మాణానికి సరిపోవు, ప్రస్తుతం సరుకుల ధరలు విపరీతంగా పెరగడం జరిగింది దాని అనుకూలంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం కలిసి 10 లక్షల రూపాయలు అధిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం నుంచి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సంఘం రోడ్డుకు సర్వే నంబర్ 923 లో 52 ఎకరాల భూమి పైన 1500 అభ్యర్థులతో గుడిసెలు వేయించడం తోపాటు రేకుల, సిమెంట్ నిర్మాణం చేసుకోవడం జరిగింది.వారి పైన కేసు వేయడం జరిగింది. రేకుల సిమెంటు నిర్మించుకున్న వారిని వెంటనే ప్రభుత్వం అందుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్, RDOకి వినతిపత్రుల రూపంగా ఇవ్వడం జరిగిన వారి పేరు ఇప్పుడు దాకా ప్రజా పాలనలో రాలేదని ఉన్నారు.లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బలహీన వర్గాలకు ఇల్లు లేని వారికి ఇల్లు ఇవ్వాలని ఇంటింటి సర్వే చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకుడు గుమ్మడి రమేష్, పూలే అంబేద్కర్ నగరంలో పోరాట కమిటీ సభ్యురాలు దాసరి నర్సవ, కంద్ర భారతి, ఆడే పువనిత, వాణి, జమున, లతా, కోటగిరి నీలవతి, ఇందూరి వనజ తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 26న యూనియన్ బ్యాంకు నూతన శాఖ ప్రారంభం

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలము తుంగూర్ గ్రామం మెన్ రోడ్డు బస్ స్టాండ్ దగ్గరలో యూనియన్ బ్యాంకు బ్రాంచ్ నూతన శాఖ ప్రారంభిస్తున్నట్లు బ్యాంకు మేనేజర్ రవి కుమార్ తెలియజేశారు. బీర్పూర్ మండలములో ప్రజల సౌకర్యార్థం బాంక్ సేవలు మారుమూల పల్లెలో ప్రజలకు కూడ అందించాలనే ఉద్దేశంతో ముందుకూ వస్తున్నట్లు తెలిపారు.బ్యాంకు నూతన శాఖ ప్రారంబం 26 వ తేది గురువారము రోజున ప్రారంభం కానున్నది కావున చుట్టు ప్రక్కల గ్రామప్రజలు బ్యాంకు సేవలు వినియోగించుకోవాలని బ్యాంక్ మేనేజర్ కోరుతున్నారు. ఇతర ప్రాంతాలలో ఇంతవరకు యూనియన్ బ్యాంక్ సేవలు వినియోగించుకున్న ఖాతాదారులు ఇక నుండీ మండలం లో అందరికి అందుబాటులో సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు ప్రజా ప్రతినిధులు,నాయకులు యువకులు ప్రతి ఒక్కరినీ నూతన శాఖ ప్రారంభోత్సవానికి సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు తెలియజేశారు.

### ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మపురి**

ఇందిరమ్మ ఇళ్ళ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా



సోమవారం ధర్మపురి పట్టణ కేంద్రంలోని బెస్తవాడలో చేపట్టిన సర్వేలో లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయవలసిందిగా అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రజలు సర్వేకు వచ్చిన అధికారులకు సహకరించి వారికి పూర్తి వివరాలు అందించాల్సిందిగా కోరారు. వీరి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, మున్నూరు కాపు సంఘ పట్టణ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్ తదితరులున్నారు.

### ఘనంగా గణిత దినోత్సవం

**సూర్య పెగడపల్లి**

ప్రపంచ గణిత మేధావి,గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా మండలం



కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో సోమవారం ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు నిర్వ హించారు. ఈ సందర్భంగా గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి విద్యార్థులు ఉపాధ్యాయులు పూల మాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. గణిత దినోత్సవం పురస్కరించుకొని గణిత ఉపాధ్యాయులు లింగంపల్లి లచ్చయ్య, శ్రీనివాస్, పరమేశ్వర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు, గణిత ముగ్గులు, గణిత పాటలు, కవితల పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచి క్విజ్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లలిత, ఉపాధ్యాయులు మాధవి, శంకరయ్య, శ్రవణ్ కుమార్, జ్యోతి, లక్ష్మణ్, విజయకుమార్, వేణుగోపాల్, సంజీవరెడ్డి, శ్రీధర్, మంజు భార్గవి, రమేష్, హైమద్ పాల్గొన్నారు.

### తాటిపల్లి గురుకుల బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసిన ఎస్సై

**సూర్య మల్యాల**

మల్యాల మండలం తాటిపల్లి గురుకుల బాలికల విద్యాలయాన్ని సోమవారం ఎస్సై నరేష్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ నరేష్ వంట వస్తువులు మధ్యాహ్నం భోజనం బియ్యం నిల్వలను వంట పాత్రలను



వాషింగ్ ఏరియాను తనిఖీ చేశారు. రోజు వంటలు ఎలా ఉంటున్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మానస పాల్గొన్నారు.

### హుజురాబాద్ కోర్టు ఏజీపీగా శ్రీనివాస్ గౌడ్

**సూర్య హుజురాబాద్**



హుజురాబాద్ కోర్టు అదనపు ప్రభుత్వ న్యాయవాది (ఏజీపీ)గా గుర్రం శ్రీనివాస్ గౌడ్‌ని నియమిస్తూ ప్రభుత్వ లీగల్ అఫైర్స్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ఏజీపీగా శ్రీనివాస్ గౌడ్ మూడేళ్ల పాటు కొనసాగుతారు. శంకరపట్నం మండల కేంద్రానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ గతంలో కూడా రెండు పర్యాయాలు ఏజీపీగా పని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబు, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు పొన్నం అశోక్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీనివాస్ గౌడ్ నియామకం పట్ల హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్, న్యాయవాదులు గౌరు సమ్మిరెడ్డి, టి. సాయి న్న, ముక్కెర రాజు, జి.లక్ష్మణమూర్తి, పి.శ్రీధర్ బాబు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

### రాకేష్ సేవలు మరువలేనివి

**- డాక్టర్ విశారదన్ మహరాజ్**

**సూర్య వీణవంక**



ధర్మ సమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా నాయకులు గురుకుంట్ల రాకేష్ సేవలు మరువలేని అని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్ అన్నారు. ఈనెల 14వ తేదీన జిల్లా నాయకులు రాకేష్ రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఈ సందర్భంగా వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో సోమవారం అయన ఆత్మ దిన సభ (సంస్మరణ సభ) నిర్వహించారు. ఈ సంస్మరణ సభకు డాక్టర్ విశారదన్ మహరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా సామాజిక, సాంస్కృతిక, స్వశక్తి ఉద్యమంలో, నేటి ధర్మ సమాజ్ పార్టీ వరకు ఉద్యమం పార్టీ నిర్మాణం కోసం ఎంతో క్రియాశీలకంగా పనిచేశారని అన్నారు. ఆయన అకాల మరణం వారి కుటుంబానికే కాకుండా, పార్టీకి కూడా తీరని నష్టాన్ని చేకూర్చుందని అన్నారు. కుటుంబం మనోధైర్యంగా ఉండాలని అన్నారు. పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తాళ్ళ నరేష్ మహరాజ్, రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మహరాజ్, జంబుద్వీప జన జాగృతి బాధ్యులు అంజన్ బాబు, వివిధ జిల్లాల నాయకులు, పార్టీ అభిమానులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

### కార్పొరేటర్ కుటుంబానికి కేంద్ర మంత్రి పరామర్శ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు సాయంత్రం కరీంనగర్ లోని 58వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి విజయ ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించారు.



రాపర్తి విజయ భర్త వెంకటేశం వారం రోజుల క్రితం అనారోగ్యంతో మంరణించారు. ఈ నేపథ్యంలో రాపర్తి విజయ నివాసానికి వెళ్లిన బండి సంజయ్ ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కాపువాడకు వెళ్లిన బండి సంజయ్ తన సమీప బంధువు కరవత్తుల అనిల్ నివాసానికి వెళ్లారు. జయప్రద ఇటీవల అనారోగ్యంతో మరణించిన నేపథ్యంలో అనిల్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కాపువాడలో ఇటీవల మరణించిన ఆకుల స్వరూప నివాసానికి వెళ్లిన బండి సంజయ్ ఆమె కుటుంబ సభ్యులను కలిశారు. అనంతరం రామడుగు మండలం గోపాల్ రావు పేట వెళ్లిన కేంద్ర మంత్రి ఇటీవల మరణించిన బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొన్నం శ్రీనివాస్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు.

### రైతుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య కొత్తపల్లి**



రైతుల సమస్యలను పరిష్కరించాలని కొత్తపల్లి మాజీ సర్పంచ్, సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి మండల కేంద్రంలోని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు న్యాయం చేసే విధంగా పథకాలను ప్రవేశ పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అను మల్ల మిత్ర మండల సభ్యులు పాల్గొన్నారు.

### క్రీడాకారులకు దుస్తువుల అందజేత

**సూర్య కరీంనగర్ టౌన్**

ఈ నెల 23 నుండి 25 వరకు నల్గొండ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొనే రాజన్న సిరి సిల్ల జట్టుకు ఈషా హాస్పిటల్ కరీంన గర్ అయినటువంటి



డాక్టర్ జేపీ డ్రెస్ స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ మహమ్మద్ మునీరొద్దీన్ మాట్లాడుతూ డాక్టర్ జేపీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పందుగ సంతోష్, దాసరి శివరాం, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ధర్మం చేయండి... ధర్మం చేయండి అంటూ...

## - బిక్షాటనతో ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల వినూత్న నిరసన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ధర్మం చేయండి... ధర్మం చేయండి అంటూ.. కరీంనగర్ భిక్షాటనతో ఎస్ఎస్సి ఉద్యోగులు సోమవారం వినూత్న నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ 14వ రోజు రోడ్ల వెంట తిరుగుతూ బిక్షం అడిగారు. 14 రోజు సమ్మెకు టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు జేసి చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, టీజీపీఎస్ చైర్మన్ కాళీ చరణ్, టీఎన్జీవో జిల్లా సెక్రెటరీ సంగెం లక్ష్మణరావు, వైస్ ప్రెసిడెంట్ రోహిత్, కేశవరెడ్డి కిరణ్ కుమార్, రమేష్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రామస్వామి, వెంకన్న, రాగి శ్రీనివాస్, అంజయ్య, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పువ్వులు సత్యనారాయణ, రిటైర్డ్ టీచర్లు రాజేశ్వరరావు, మహేష్, రమేష్, తెలంగాణ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫోరం ఫౌండర్ అండ్ స్టేట్ ప్రెసిడెంట్ మాసం రత్నాకర్, సత్యం, రమేష్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు అయిన మినిమం టైమ్ స్కేల్, జీవిత భీమా, హెల్త్ కార్డులు, సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులకు 108 రోజులు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, 61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్, మరణించిన ఉద్యోగ కుటుంబాలకు 15 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మహిళా ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవులు ప్రభుత్వం వెంటనే ప్రకటించి వారి జీవితాలలో ఆనందాలు, వెలుగులు నింపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అనంతరం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు బెజ్జంకి ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు గుండా రాజిరెడ్డి, జిల్లాప్రధాన కార్యదర్శి మహేశ్, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, రవి చంద్ర, బి. శ్రీకాంత్, కేజీబీవీ ప్రత్యేక అధికారులు ఎం. అజిత, బి రమాదేవి, ఎన్ పూర్ణిమ గౌతమి, పి.మాధవి, పి కిరణ్ జ్యోతి, ఎం స్వప్న, ఏ సునీత, పి కవిత, వై.భార్గవి, ఇ.లావణ్య, కే. సుప్రియ, కే.రజిత, జి పుష్కరాణి, కె మధులత, ఉపాధ్యక్షులు వరలక్ష్మి, నీరజ, రవిచందర్, ఆంజనేయులు, వెంకటేష్, శ్రీకన్య, బి. రమేష్, ప్రభాకర్, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# కాకతీయలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ నగరంలోని కట్టరాంపూర్ లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్లో ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా సోమవారం గణిత దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన ట్రస్మా రాష్ట్ర ముఖ్య సలహాదారు, గ్రాడ్యుయేట్ ఎం.ఎల్.సి. అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు, ముఖ్య అతిథులుగా విచ్చేసిన ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షులు పచ్చునూరి సురేందర్, ట్రస్మా నగర సెక్రటరీ శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి బండ శ్రీకాంత్, ట్రస్మా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, రిషి విద్యాసంస్థల చైర్మన్ కామారపు చెన్నప్ప, కరీంనగర్ కిడ్స్ కేర్ స్కూల్ కరస్పాండెంట్ గిరిబాబు, కాకతీయ పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విశిష్ట అతిథిగా విచ్చేసినటువంటి ఎం.ఎల్.సి.అభ్యర్థి శ్రీ యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ మానవ నాగరికత గణితంతో ముడిపడి ఉందని, అందుకు ప్రతి ఒక్కరు కూడా గణితంలో ముందంజలో ఉండాలని తెలిపారు. కాకతీయలో తయారుచేసిన గణిత పరిశోధనలు భవిష్యత్ తరాలకు శాస్త్రవేత్తలుగా ఎదగడంలో ఇలాంటి విద్యార్థులు ముందు ఉంటారని కొనియాడారు. విద్యార్థులు తయారుచేసిన గణిత పరిశోధనలు ఔరా! అనిపించి, అబ్బురపరిచారు. చిన్ననాటి నుండే విద్యార్థులను పరిశోధకులుగా ఎదగడానికి ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 125 గణిత ప్రాజెక్టులు తయారుచేసిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్, ముఖ్య అతిథులతో విద్యార్థులందరికీ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్, ప్రిన్సిపాల్ అర్చన, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# చింతకుంట ఉన్నత పాఠశాల విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో జరిగే సీఎం కప్‌కు ఎంపిక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీస్కుంటున్నటువంటి పల్లె నుంచి ప్రపంచానికి "వివిధ క్రీడా అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను వెలికి తీసే సదుద్దేశంతో, 2036లో ఒలంపిక్ క్రీడలను తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించే విధంగా 2500 ఎకరాల క్రీడా యూనివర్సిటీ హైదరాబాదులో నిర్మించ తలపెట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లాలో 36 క్రీడ అంశాలలో జిల్లా స్థాయిలో ఎంపిక పోటీలను నిర్వహించగా కరీంనగర్ జిల్లా కొత్తపెల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతకుంట గ్రామానికి చెందిన ఎనిమిదో తరగతి విద్యనభ్యసిస్తున్నటువంటి కుమారి నేహ 400 మీటర్ల పరుగు పందెం నందు ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పథకాన్ని సాధించింది. ఈనెల 31వ తేదీ నుండి జనవరి నెల రెండో తారీకు వరకు హనుమకొండనందు జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరగనున్న రాష్ట్రస్థాయి సీఎం పోటీలకు ఎంపిక కాబడి పాల్గొనబోతున్న సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాండ్ర శోభారాణి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ అంతడుపుల శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయ బృందము, పుర ప్రముఖులు అభినందనలు తెలియజేస్తూ రాష్ట్రస్థాయినందు కూడా కరీంనగర్ జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చి ప్రథమ స్థానంనందు నిలవాలని ఆశీర్వదించారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘీభావం తెలిపిన కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ 14వ రోజు నిరసన దీక్ష చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, టి జీ ఓ జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్,టిఎన్జిఓ జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు, కిరణ్ కుమార్ రెడ్డి, రాగి శ్రీనివాస్,నాలుగో తరగతి ఉద్యోగుల అధ్యక్ష కార్యదర్శులు కోట రామస్వామి, శంకర్, డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు వెంకన్న, పెన్షన్ల సంఘం అధ్యక్షుడు పెండ్యాల కేశవరెడ్డి, టీజీఓ నాయకులు రోహిత్, పట్టణ అధ్యక్షులు సర్దార్ హరిమిందర్ సింగ్, సహా అధ్యక్షులు ఒంటెల రవీందర్ రెడ్డి, గంగారపు రమేశ్, మాన్మిత్ సింగ్, నేరెళ్ల కిషన్ పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మీ సమస్యల పరిష్కారానికి ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ ఏలూరు శ్రీనివాసరావుల ద్వారా ప్రభుత్వానికి తీసుకువెళ్లి మీ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల అధ్యక్షుడు రాజి రెడ్డి మహేష్ సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

# పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా జాతీయ గణితదినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్థానిక నగరంలోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో ప్రముఖ గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినం పురస్కరించుకొని నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి.విద్యార్థులు గణితానికి సంబంధించిన వివిధ మాడళ్ళను తయారుచేసి ప్రదర్శించారు. మరియు శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్ర పై చేసిన నాటిక లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డా. ఇ.ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యార్థులు వివిధ రకాల గణిత సమస్యలను పరిష్కరించడం నిరంతరం సాధన చేయాలని ,ప్రతీ విషయం పై సమగ్ర అవగాహన తెచ్చుకొని భవిష్యత్తులో గొప్ప గణిత ఆవిష్కరణలు చేసి మన దేశ గొప్పతనం నలుదిశలా ప్రసరింప చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు,రశ్మిత, వినోద్ రావు,వి.యు.యం.ప్రసాద్, టి.యస్.వి.రమణ, హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు రబీంద్ర పాత్రో, భవానీ, సరిత, గణిత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన శిశుమందిర్ విద్యార్థులకు సన్మానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో విద్యనభ్యసించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానించడమైనది. 2010-11 బ్యాచ్ కు చెందిన మడికొండ రాజు, మడికొండ వినిత 2024 D.Scలో సెకండరీ గ్రేడ్ టీచర్స్‌గా ఎంపికైనారు. 2011-12 బ్యాచ్ విద్యార్థి చాడ సాయి ఇరిగేషన్ డిపార్టుమెంటులో A.E.గా సెలెక్ట్ కావడం జరిగింది.వీరికి ప్రభుత్వ ఉద్యోగాలు రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి వీరిని ఘనంగా సన్మానించారు. పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, సమితి అధ్యక్షులు డా.చక్రవర్తుల రమణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, సహ కార్యదర్శి కొండా గంగాధర్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ తదితరులు వీరు సాధించిన ప్రభుత్వ ఉద్యోగాల పట్ల అభినందనలు తెలియజేశారు.

# బొమ్మకల్ భూ పహాణీలను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలని ధర్నా

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సీఐడీ కార్యాలయంలో ఉన్న బొమ్మకల్ భూ పహాణీలను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలంటూ కరీంనగర్‌లో ఓ వ్యక్తి ఆందోళనకు దిగాడు. నగరంలోని కలెక్టరేట్ ఎదుట ప్లకార్డు ప్రదర్శిస్తూ.. భైఠాయించాడు. బొమ్మకల్ గ్రామానికి చెందిన గోష్కి శంకర్ అనే వ్యక్తి పహాణీలు కావాలంటూ అధికారులు చుట్టూ తిరిగి వేసారిపోయాడు. పలుమార్లు అధికారులను హహాణీలు కావాలంటూ అడగగా సీఐడీ కార్యాలయంలో ఉన్నట్లుగా తెలిపారని చెప్పాడు. కేవలం రెండు, మూడు సర్వే నంబర్లపై కేసులున్నాయని చెప్పారు. కానీ బొమ్మకల్‌కు సంబంధించిన అన్నీ సర్వే నంబర్ల పహాణీలను సీఐడీ కార్యాలయంలో ఉంచారని ఆవేదన వ్యక్తం చేశాడు. హైదరాబాద్‌లోని ప్రజా దర్బార్‌లో సైతం ఫిర్యాదు చేశామని అయినా అదికారులు పట్టించుకోవడం లేదన్నారు. బొమ్మకల్ పహాణీలు సీఐడీ కార్యాలయంలో ఎందుకు ఉంచారని ప్రశ్నించాడు. అధికారులు తక్షణమే స్పందించి బొమ్మకల్ గ్రామ భూ పహాణీలను రైతులకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశాడు. లేనియెడల తీవ్రంగా ఉద్యమిస్తామని హెచ్చరించాడు.

# మార్కెట్లో రైతులకు సన్మానం

**సూర్య జమ్మికుంట**



జాతీయ రైతు దినోత్సవం సందర్భమున కాటన్ మార్కెట్ ఆవరణలో మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం ఆధ్వర్యంలో రైతు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రైతులను శాలువాలతో ఘనముగా సన్మానించారు ఆయన మాట్లాడుతూ భారతదేశం ముఖ్యంగా వ్యవసాయక దేశమని రైతులే దేశానికి వెన్నుముక అన్నారు జై జవాన్ జై కిసాన్ పేరుతో దేశానికి అన్నం పెడుతున్న రైతులను దేశాన్ని రక్షించే సైనికులను సన్మానిం చుకోవడం మనకు గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా మార్కెట్ సిబ్బంది, అడితి దారులు, ఖరీదు దారులు, గుమస్తాలు, హమాలి కార్మికులు, దడువైలు పాల్గొన్నారు.

# పి.వి సేవలు చిరస్మరణీయం

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంటలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని పి.వి నరసింహారావు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల యూత్ అధ్యక్షుడు బుడిగే శ్రీకాంత్ ఉపాధ్యక్షుడు రాచపల్లి సాగర్,తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు అన్నం ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి బీజిగిరి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేల్పుల ప్రశాంత్, రాజేందర్, రాజు, జావిద్, అంజి, రాజ్ కుమార్, అస్రఫ్, వంశీ, మహేష్, నభి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# అద్దె భవనాలు.. అసంపూర్తి నిర్మాణాలు....!

- మండలంలో 54 అంగన్‌వాడి కేంద్రాలు
- 10 అద్దె భవనాల్లో అంగన్‌వాడి కేంద్రాలు
- అసంపూర్తి నిర్మాణాలతో మొండి గోడలు దర్శనం
- భవనాలను నిర్మించడంలో అంతులేని నిర్లక్ష్యం
- పక్కా భవనాలు నిర్మించాలంటున్న ప్రజలు




**సూర్య గంభీరావుపేట**

మండలంలో అంగన్ వాడి కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించడంలో అంతులేని నిర్లక్ష్యం కనబడుతోంది. అద్దె భవనాలు అసంపూర్తి నిర్మాణాలతో మొండి గోడలుగా అంగన్ వాడి కేంద్రాలు దర్శనమిస్తున్నాయి. గంభీరావుపేట మండలంలో మొత్తం 54 అంగన్ వాడి కేంద్రాలు ఉన్నాయి. ఇందులో 19 సొంత భవనాలు ఉండగా మిగిలిన వాటిలో 25 ప్రభుత్వ పాఠశాలల్లో 10 అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. ఇవన్నీ అంగన్వాడి కేంద్రాలు ఏర్పాటు అయినప్పటి నుండి అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. ఆయా కేంద్రాల్లో సరైన ఆటస్థలం లేక చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు.ఒక్కో భవనానికి రూ. 1000 చెల్లిస్తున్నారని విశ్వసనీయ సమాచారం.

### - అసంపూర్తి భవనాలు.. మొండి గోడలు దర్శనం..

గంభీరావుపేట మండలంలో రెండు సెక్టార్లుగా విభజించారు. గంభీరావుపేట పరిధిలో 30 అంగన్ వాడి కేంద్రాలున్నాయి. లింగన్నపేట పరిధిలో 24 అంగన్ వాడి కేంద్రాలున్నాయి. దమ్మన్నపేట ముస్తఫా నగర్ సముద్రాలింగాపూర్ నర్మాల క్యాంపు రాజుపేట గ్రామాలలో అసంపూర్తి నిర్మాణాలతో పక్క భవనాలు మొండి గోడలతో చాలా సంవత్సరాలుగా దర్శనమిస్తున్నాయి.

### - టీచర్లు ఆయాలకు తప్పని తిప్పలు..

సొంత భవనాలు లేకపోవడం వల్ల విధులను సక్రమంగా నిర్వహించడంలో టీచర్లు ఆయాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అద్దె భవనాలు దొరకక తక్కువ అదే చెల్లించడంతో వసతులు లేక టీచర్లు ఆయాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. అసంపూర్తిగా ఉన్న భవనాలకు సరిపడా నిధులు మంజూరు చేసి మిగిలిన పనులను పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### - 54 కేంద్రాలకు ఒక్కరే సూపర్వైజర్..

మండలంలోని రెండు సెక్టార్ల పరిధిలో 54 అంగన్ వాడి కేంద్రాలను ఒక్కరే సూపర్వైజర్ పర్యవేక్షిస్తున్నారు. దీనిపై ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుకను వివరణ కోరగా మండలానికి 12 కొత్త భవనాలు మంజూరయ్యాయని, అసంపూర్తి భవనాలకు ఇంకా ఎన్ని నిధులు అవసరమో ఎస్టిమేషన్ వేస్తున్నామని తొందరలోనే పనులు పూర్తి అయ్యే విదంగా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని చిన్నారులు బాలింతలు గర్భిణీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నామని తెలిపారు.





## ఎత్తు లో ఆర్ అండ్ బి రోడ్డు...
# పైకి లేచిన ఆటో

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి-మంథని ప్రధాన రహదారి లోని ఆర్ అండ్ బి రోడ్డు సరిగ్గా వేయక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆర్ అండ్ బి రోడ్డు గోదావరిఖని రోడ్డు కన్నా ఎత్తుగా ఉండడంతో గోదావరిఖని నుండి సామాను తో వస్తున్న ఆటో సెంటినరీ కాలనీ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆర్ అండ్ బి రోడ్డు ఎక్కుతుండగా పైకి లేచింది. అక్కడ ఉన్నవారు వచ్చి ఆటో పడిపోకుండా ఆపగలిగారు.

- పివీరావు,సూర్య సెంటినరీ కాలనీ

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.

### - అదనపు కలెక్టర్ డి.వేణు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులకు తెలిపారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చే దరఖాస్తులను పరిశీలించి వారి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# షర్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని బొంపల్లి గ్రామంలో ఓల్లపు రాజమ్మ ఇల్లు కరెంటు ద్వారా షర్ట్ సర్క్యూట్ జరిగి ఇల్లు పూర్తిగా దగ్ధం అయింది. ఇల్లు షర్ట్ సర్క్యూట్ ద్వారా కాలిపోయిన మంటలో మహిళా గ్రూపుల ద్వారా ఎత్తుకున్న లక్ష 65 వేల రూపాయలు , ఒక తులం బంగారం ,పది తులాల వెండి నిత్యవసర వస్తువులు, బీరువా ,టీవీ నిత్యావసరాకు పూర్తిగా కాలిపోయాయి. 15 ఏళ్ల క్రితం భర్త చనిపోగా, ఇద్దరు పిల్లలను కూలి పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంది. ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని రాజమ్మ కోరారు.

# అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ప్రజావాణి అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియం లో ప్రజల నుంచి కలెక్టర్ సోమవారం అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజావాణికి వచ్చే దరఖాస్తులు పెండింగ్ లో పెట్టవద్దని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు 58, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి20, ఎస్ డీ సీకి 10, ఎస్పీకి 7, విద్యా శాఖ, జిల్లా పంచాయతీ అధికారి కి 4 చొప్పున, ఎల్ డీ ఎం, వేములవాడ మున్సిపల్ కార్యాలయానికి, ఉపాధి కల్పన శాఖకు 3 చొప్పున, డీసీ ఎస్ ఓ, జిల్లా సంక్షేమ అధికారి, ఎంపీడీవో కొనరావుపేట, ఎల్లారెడ్డిపేట, వేములవాడ, బోయినపల్లి కి రెండు చొప్పున, ఎంపీడీవో ఇల్లంతకుంట, ముస్తాబాద్, గంభిరావుపేట చందుర్తి, ఇరిగేషన్, జిల్లా వైద్యాధికారి, వ్యవసాయ అధికారి, డీఎం డబ్ల్యూఓ, సెస్, డీటీడబ్ల్యూఓ, హ్యాండ్ లూం అండ్ టెక్స్టైల్స్, డీపీఆర్ఈ, డీఎస్ సీడీ ఓ, ఎస్సీ కార్పొరేషన్, ఆర్టీసీ సిరిసిల్ల, డీబీసీడీఓ ఒకటి చొప్పున మొత్తం 142 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.






# గంగాధర పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

**సూర్య గంగాధర**



కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని గంగాధర పోలీస్ స్టేషన్ ను సోమవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనిఖీ చేసారు.హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారు చేస్తున్న విధులు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకుని, త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాలను సందర్శించి ప్రజలతో మాట్లాడాలన్నారు. పోలీసుస్టేషన్ పరిధిలోని ప్రతీ గ్రామానికి పోలీసు సిబ్బందిని కేటాయించాలని సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిం చాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా మరియు పి.డి.ఎస్. బియ్యం, పేకాట వంటి వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర పోలీసుస్టేషన్ ఎస్.హెచ్.ఓ. ఎస్సై నరేందర్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం చేయడానికే గ్రీవెన్స్ డే.

### -జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్
### -గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 23 ఫిర్యాదులు స్వీకరణ.

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



బాధితులకు పోలీస్ శాఖ ద్వారా సత్వర న్యాయం అందించేందుకు ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన బాధితుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితుల ఫిర్యాదులపై సత్వరం చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నా మన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# వకీల్ పల్లె, గడ్డంపల్లి నూతన గ్రామ పంచాయతీలకు ప్రతిపాదనలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలో మరో రెండు గ్రామ పంచాయతీలకు సోమవారం ప్రతిపాదనలు తయారు అయ్యాయి. పన్నూరు గ్రామపంచాయతీలోని వకీల్ పల్లె ప్లాట్లను కలుపుకొని ఒక గ్రామ పంచాయతీగా, సుందిళ్ల గ్రామ పంచాయతీలో హమ్లెట్ విలేజ్ గడ్డంపల్లిను ఒక గ్రామ పంచాయతీగా వేరు చేయడానికి అధికారులు ప్రతిపాదన తయారు చేశారు. రత్నాపూర్ గ్రామ పంచాయతీలో హమ్లెట్ విలేజ్గా ఉన్న పన్నూరు గ్రామాన్ని 2018లో పన్నూరు గ్రామ పంచాయతీగా విడగొట్టారు.సింగరేణి ఓసీపీ-1, వకీల్ పల్లె గనుల కొరకు వకీల్ పల్లి గ్రామాన్ని సింగరేణి యాజమాన్యం తొలగించింది. ఈ క్రమంలో వీరందరికీ ప్రత్యేకంగా పన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలో ప్లాట్లు కేటాయించారు. తమ గ్రామాన్ని తొలగించిన దృష్ట్యా తమ గ్రామ పంచాయతీ వేరు చేయాలని వకీల్ పల్లి గ్రామస్తులు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందించారు. దీంతో స్పందించిన ఆయన వకీల్ పల్లి గ్రామాన్ని గ్రామ పంచాయతీగా మార్చాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు లేఖ రాశాడు. దీంతో కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య ఆదేశాలతో ఎంపీడీఓ బద్రి శైలజ రాణి, తహసీల్దార్ బోర్కారి రామచంద్రరావు, ఎంపీఓ దేవరకొండ ఉమేష్,



మండల సర్వేయర్ నాగండ్ల.రాధిక, పంచాయతీ సెక్రటరీ బుజారం.రమేష్, భూక్య ప్రేమలత లు సర్వే నిర్వహించారు. సుందిళ్ల హమ్లెట్ విలేజ్ గడ్డం పల్లెలో సుమారు 550 జనాభా, పన్నూరు హమ్లెట్ విలేజ్ వకీల్ పల్లె ప్లాట్లో 650 జనాభా ఉన్నట్లు గుర్తించారు. ఇప్పటికే రామగిరి మండలం లో 17 గ్రామ పంచాయతీలు ఉండగా నూతన గ్రామ పంచాయతీలు రెండు కలిస్తే మొత్తం 19 గ్రామ పంచాయతీ లు అవుతాయి.

**- కిష్టంపల్లె, ముల్కలపల్లి నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటుకు ప్రతిపాదనలు**

కమాన్ పూర్ మండలం లో మరో రెండు నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారయ్యాయి. కమాన్ పూర్ గ్రామ పంచాయతీ నుంచి 1981వ సంవత్సరంలో గుండారం, రాజాపూర్ లతో గుండారం గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన అనంతరం 2018వ సంవత్సరంలో కమాన్ పూర్ గ్రామ పంచాయతీ నుంచి సిద్దిపల్లె, శాలపల్లె, బుర్రకాయల పల్లె గ్రామాలతో సిద్దిపల్లె గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశారు. ఇప్పటికే కమాన్ పూర్ గ్రామ పంచాయతీ నుంచి రెండు గ్రామ పంచాయతీలు ఏర్పాటయ్యాయి. ఇప్పుడు తాజాగా మూడోవ నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు కానుంది. ఈ నూతన గ్రామ పంచాయతీ లో కిష్టంపల్లె, బాపూజీ నగర్, పిల్లిపల్లె గ్రామాలతో కిష్టం పల్లె గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయనున్నారు. కిష్టంపల్లె ను నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి కొందరు వినతి పత్రాలు అందజేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఆదేశాలు రాగానే డీ.పీ.ఓ వీర బుచ్చయ్య ఆదేశాలతో మండల అభివృద్ధి అధికారి జీ.లలిత తహసీల్దార్ ముత్యాల వాసంతి,ఎంపీఓ కాటం భాస్కర్, మండల సర్వేయర్ నా గండ్ల రాధిక కలిసి ప్రతిపాదనలు తయారు చేశారు. కాగా కిష్టంపల్లె గ్రామ పంచాయతీలో సుమారు 2 వేల జనాభా,ముల్కలపల్లి గ్రామ పంచాయతీలో సుమారు 650 జనాభాను కలిగి ఉన్నట్లు చూపించారు. కమాన్పూర్ మండలంలో ఇప్పటికే 9 గ్రామ పంచాయతీలు ఉండగా ఈ రెండు గ్రామపంచాయతీలో కలుపుకొని మొత్తం 11 గ్రామ పంచాయతీలు ఏర్పాటు అవుతాయి.

# నూతన కిష్టంపల్లె గ్రామ పంచాయతీ ఏర్పాటును నిలిపివేయాలి

**- కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన వివిధ రాజకీయ పార్టీల నేతలు**

**- గ్రామ పంచాయతీ విభజనపై ప్రజాభిప్రాయ సేకరణ చేయాలి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలంలో నూతనంగా రెండు గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు. ఈ నేపథ్యంలో కమాన్ పూర్ మండలంలోని కిష్టం పల్లి గ్రామ పంచాయతీ కేంద్రంగా బాపూజీ నగర్తో పాటు పిల్లిపల్లె గ్రామాలను ఏర్పాటు చేయ నున్నట్లు తెలుస్తోంది. అలాగే జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రెవెన్యూ గ్రామమైన ములకలపల్లి ప్రత్యేక గ్రామ ప్రజలు ఏర్పాటు చేయ నున్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో కమాన్ పూర్ గ్రామ పంచాయతీ నుంచి కిష్టం పల్లి, బాపూజీ నగర్, పిల్లిపల్లె గ్రామాలను కలుపుతూ కిష్టంపల్లి గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసే ప్రక్రియ కొన సాగుతుందన్న ప్రచార నేపథ్యంలో పలువురు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కిష్టంపల్లి గ్రామ పంచాయతీ ఏర్పాటు ప్రక్రియను నిలిపివేయాలని వినతి పత్రం అందజేశారు. ఇప్పటివరకు ములకలపల్లి గ్రామ పంచాయతీ ఏర్పాటు ప్రక్రియకు సంబంధించి ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం కాలేదు. కమాన్ పూర్ గ్రామ పంచాయతీ మండలంలో పెద్ద గ్రామ పంచాయతీగా పేరుంది. ఈ నేపథ్యంలో అలాంటి పెద్ద గ్రామపంచాయతీని చిన్న గ్రామాలుగా విభజన చేస్తే ఆర్థికపరంగా గ్రామపంచాయతీ ఆదాయం కోల్పోవల సిన పరిస్థితి నెలకొంటుంది. భవిష్యత్తులో కమాన్ పూర్ మండల కేంద్రం నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటయ్యే అవకాశాలు ఉన్నాయనే నేపథ్యంలో భాగంగా కమాన్ పూర్ గ్రామపంచాయతీని విభజన చేసే కుట్రకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇష్టం పల్లెటూరు గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఉద్దేశం ఉంటే ముందుగా ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం చేపట్టాలని రాజకీయ పార్టీల నాయకుడు డిమాండ్ చేస్తున్నారు. కమాన్ పూర్ గ్రామపంచాయతీ నుండి కృష్ణం పల్లె కేంద్రంగా ఏర్పాటు చేస్తే నూతన గ్రామ పంచాయతీతో ప్రజల్లో, జీవన ఉపాధి, చెరువుల పంపిణీ, ఇతర సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ ఇచ్చిన ఫిర్యాదులో రాజకీయ పార్టీల నాయ కులు పేర్కొన్నారు. వాస్తవికంగా ప్రజాభిప్రాయ సేకరణ చేసి ఎలాంటి విభజన వల్ల నష్టం వాటిల్లకుండా తగు చర్యలు తీసుకుంటే బాగుంటుందని నేతలు కోరారు. కమాన్ పూర్ గ్రామపంచాయతీ నుంచి మరో కొత్త గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత అంతగా అవసరం లేదని రాజకీయ పార్టీల శ్రేణులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు పునర ఆలోచన చేసి కిష్టపల్లి గ్రామపంచాయతీ ఏర్పాటును పునః సమీక్షించాలని కోరుతున్నారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుక్క చంద్రమౌళి, అలాగే వివిధ పార్టీలకు చెందిన నాయకులు గీత సంపత్ కుమార్, రంగు సత్యనారాయణ గౌడ్, నగునూరి నరసయ్య గౌడ్, పొన్నం వెంకన్న గౌడ్, బొంపల్లి రాజయ్య, జంగేపల్లి అజయ్, కలువల ప్రకాష్, భీమ్ రాజ్, ఆరెల్లి రాజు, ముజాహిద్, కందుల రవీందర్లతో పాటు తదితరులు ఉన్నారు.

# కాంట్రాక్టు కార్మికుల పట్ల వివక్ష చూపుతున్న సింగరేణి

**- ఆర్జీ-3 బ్రాంచ్ కార్యదర్శి అరవింద్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కాంట్రాక్టు కార్మికుల పట్ల సింగరేణి యాజమాన్యం వివక్ష చూపుతోందని సీఐటీయూ అనుబంధ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం (ఎస్.సి.కే.ఎస్) ఆర్జీ-3 బ్రాంచ్ కార్యదర్శి చిప్పకుర్తి అరవింద్ ఆరోపించారు. సింగరేణి యాజమాన్యం ఒకపక్క ఒకే కుటుంబం-ఒకే గమ్యం-ఒకే లక్ష్యం అని చెబుతూ మరోపక్క సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులను రెండో తరగతి పౌరులుగా చూస్తుందని ఆరోపించారు. వారి పట్ల వివక్షతను పాటిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచడంలో, పండగ సెలవులు, క్యాంటీన్ సౌకర్యం అమలు చేయడంలో, వైద్య సదుపాయం కల్పించడంలో, చివరికి మరణించిన కార్మికులకు నష్టపరిహారం చెల్లించడంలో, ఇలా అడుగడుగునా వివక్షత పాటిస్తున్నదని ఆయన అన్నారు. నెల రోజుల్లో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత సంవత్సర కాలంగా కాంట్రాక్టు కార్మికుల సమస్యలు బాధల గురించి మాటలు చెబుతున్న తప్ప ఆచరణలో వేతనాలు పెంచడం లేదని అన్నారు.ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం - రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికుల పట్ల వివక్షతను విడనాడి కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చిన హామీలను, యాజమాన్యం అంగీకరించిన అంశాలను వెంటనే అమలు చేయాలని, వేతనాలను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. రమేష్, ఏ.సంపత్, రమేష్, సిహెచ్.శ్రీనివాస్, కే.ప్రసాద్, లక్ష్మణ్, శ్రీధర్, శ్రావణ్, మారుతి, బాలకృష్ణ, నవీన్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఓల్డ్ హై స్కూల్ విద్యార్థులు ఎంపిక

**సూర్య జగిత్యాల**



ఈనెల 15 నుండి 21 వరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలలో వివిధ విభాగాల్లో ఓల్డ్ స్కూల్లో చదువుతున్న ఐదుగురు విద్యార్థులు ఈనెల 27 నుండి జనవరి 5 వరకు హైదరాబాదులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు బాస్కెట్బాల్ విభాగంలో వి అఖిల్ బి శ్రీరామ్ స్విమ్మింగ్లో టి అక్షిత్ బాక్సింగ్ లో లోకేష్ లాంగ్ జంప్లో టి అక్షిత్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ చంద్రకళ ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్ పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు, ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్, సురేందర్, శ్రీనివాస్, సంజీవయ్య మల్లికార్జున్ సావిత్రి రజిని అభినందించారు.

## జిల్లా పరిషత్ హై స్కూల్కు ఐఐటీ పుస్తకాల అందజేత

**సూర్య కోరుట్ల రూరల్**



జిల్లా పరిషత్ పైడిమడుగు పాఠశాలకు ఐఐటీ జిఇఇ పుస్తకాలు 6తరగతి నుండి 9వ తరగతి పుస్తకాలతో పాటు గ్రామర్ పుస్తకాలు, ప్రముఖ గణిత శాస్త్ర నిపుణులు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఎస్ సి హైండ్ పబ్లికేషన్స్ ఏరియా సేల్స్ మేనేజర్, శ్రవణ్ కుమార్ ద్వారా పాఠశాలకు సుమారు 7500 విలువ గల పుస్తకాలు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేయడం జరిగింది. జాతీయ గణిత దినోత్సవ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి ఆనంద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందజేసిన పబ్లికేషన్ నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జేశారు. జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ఉపయోగపడే ఐ ఐ టి జీ కంప్లీట్ గైడ్స్ ఐ ఐ టి పుస్తకాలను అభ్యసించి విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదగాలని పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి, మంచి పేరు తీసుకురావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆనంద్ విద్యార్థిని విద్యార్థులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భారతదేశ స్థితి గతిని మార్చిన ఘనత మాజీ ప్రధాని పీవీదే

**సూర్య-కోరుట్ల**



భారతదేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో దేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలి తెలుగు ప్రధాని పీవీ నరసింహారావు అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు లు జువ్వాడి కృష్ణారావు అన్నారు. సోమవారం మాజీ ప్రధానమంత్రి పివి నరసింహారావు వర్ధంతి సందర్భంగా పట్టణంలోని జువ్వాడి భవన్లో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో మాట్లాడుతూ బహుభాషా కోవిదుడు దేశ ఆర్థిక రంగ సంస్కరణలకు ఆద్యుడు అయిన పీవీ నరసింహారావు మన తెలుగు వాడు కావడం మనందరికీ గర్వకారణం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరమాండ్ల సత్యనారాయణ,పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మచ్చ కవిత, మ్యాకల నర్సయ్య, మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్ఎంబేరి నాగభూషణం, పుప్పాల ప్రభాకర్, ఏంబేరి సత్యనారాయణ,వాసం అజయ్, తెడ్డు విజయ్, చిట్యాల అశోక్, యూటుబ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేరళ మోడల్ స్కూల్లో జాతీయ గణిత దినోత్సవం

**సూర్య, ఇల్లంతకుంట**



మండల కేంద్రంలోని కేరళ మోడల్ హై స్కూల్లో జాతీయ గణిత దినోత్సవం, గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో క్విజ్, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఉల్లాసాన్ని కలిగించే గణిత శాస్త్ర ఆటలు నిర్వహించగా,ఉత్తమ ప్రదర్శన చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ కుమార్ మాట్లాడుతూ నేడు సాంప్రదాయక, క్వాంటం భౌతిక శాస్త్రంలోని స్ట్రింగ్ థియరీ, బ్లాక్ హెూల్స్, విశ్వా ఆవిర్భావం వంటి తదితర శాస్త్రీయ అంశాల్లో రామానుజన్ గణిత పరిశోధనలు ఉపయోగపడటం ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్ రెడ్డి, బిన్సీ,బాలకృష్ణ,బిజూ,రాజేందర్,ఏబీన్,మహేందర్,అర్గిల్,నిరంజన్,నయనా, జ్యోషియా,రేణుకలతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్షణతో కూడిన నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి పై దృష్టి సారించండి

## - ఏరియా ఆసుపత్రిలో క్యాథ్ ల్యాబ్ వైద్య సదుపాయం
## - సింగరేణి ఆర్జీ-1 జిఎం డీ.లలిత్ కుమార్

**సూర్య-గోదావరిఖని**

సింగరేణి కాలరీస్ లో పనిచేస్తున్న ఉద్యోగులు నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలపై దృష్టి సారించాలని, కార్మికులకు ఒక చిన్న గాయం కూడా తగలకుండా ఉత్పత్తి సాధించే దిశగా తాము అడుగులు వేస్తున్నామని రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ డీ.లలిత్ కుమార్ తెలిపారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం సాయంత్రం పట్టణంలోని సింగరేణి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరానికి గాను 72 మిలియన్ టన్నుల నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని ముందు ఉంచుకోవడం జరిగిందని, రాబోయే మూడు నెలల్లో లక్ష్యాన్ని అధిగమించాలని కోరారు. రామగుండం ఏరియా ఇప్పటివరకు 43.82 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాల్సి ఉండగా 31.03 లక్షల టన్నులు మాత్రమే సాధించిందని, వార్షిక లక్ష్యం 49.40 లక్షల టన్నులు అని, లక్ష్యసాధనకు కృషి చేయాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉందని గుర్తు చేశారు. మారుతున్న బొగ్గు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఉత్పాదకతను పెంచి ఉత్పత్తి



వ్యయాన్ని తగ్గించుకోవలసిన అవసరం ఉందని వివరించారు. వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేయడంపై దృష్టి సారించాలని, ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచేందుకు గనుల వారీగా మల్టీ డిపార్ట్మెంటల్ కమిటీలు అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నెల వరకు రామగుండం ఏరియా-1 లోని ఫైవింక్లయిన్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు ద్వారా రూ.484 కోట్లు లాభాలు రాగా, భూగర్భ గనులు ద్వారా రూ.210 కోట్ల నష్టంతో నడుస్తున్నాయని, అయినప్పటికీ రామగుండం ఏరియా-1 రూ.274 కోట్ల లాభాలతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. సింగరేణి కార్మికులకు వారి కుటుంబాలకు స్వచ్ఛమైన మంచినీరు అందించేందుకు రూ.35 కోట్ల వ్యయంతో రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, అదేవిధంగా మురుగు నీటిని శుద్ధి చేసే ఎస్.టీ.పీ నిర్మాణ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని త్వరలోనే ఇవి అందుబాటులోకి రానున్నట్లు జిఎం చెప్పారు. మేడిపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు వద్ద రూ.3 కోట్ల వ్యయంతో 500 మెగావాట్ల సామర్థ్యం గల పంపిణీ స్టోరేజ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. సింగరేణి కార్మికులు తరచూ గుండె జబ్బులకు గురవుతున్న నేపథ్యంలో గోదావరిఖని పట్టణంలోని కంపెనీకి చెందిన ఏరియా ఆసుపత్రిలో కార్డియాక్ కాథెటరైజేషన్ లాబొరేటరీ(క్యాథ్ ల్యాబ్) అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని, ఉద్యోగుల తల్లిదండ్రులకు కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడం జరుగుతుంది తెలిపారు. రక్షణ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, సంస్థలు పనిచేసే ఉద్యోగులకు ఒక చిన్న గాయం తగలకుండా రక్షణతో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని మరోమారు జిఎం లలిత్ కుమార్ విజ్ఞప్తి చేశారు. అనంతరం ఉత్తమ కార్మికులను ఘనంగా సన్మానించి సత్కరించారు.

# పరిపాలనలో విఫలమైన ముఖ్యమంత్రి

## - బోయిన్‌పల్లి వినోద్ కుమార్

**సూర్య సిరిసిల్ల టౌన్**

మధ్యమానేరు భూనిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు కాదని ఐదు లక్షలతో కూడిన ఇంటి నిర్మాణం కావాలని దీని కోసం ప్రత్యేకంగా జీవోను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మాజీ పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ బోయినపల్లి వినోద్ కుమార్ కోరారు. సోమవారం సిరిసిల్ల తెలంగాణ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వినోద్ కుమార్ మాట్లాడుతూ ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన సందర్భంగా మధ్య మానేరు భూనిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారని,వారికి ఇందిరమ్మ ఇండ్లు కాకుండా ఐదు



లక్షలతో కూడిన ఇంటి నిర్మాణం కోసం ప్రత్యేక జీవోను విడుదల చేసి ఇవ్వాలని కోరారు.నాడు కెసిఆర్ ఇచ్చిన మాట కొన్ని కారణాలవల్ల అమలు చేయలేకపోయామని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 5 లక్షలతో కూడిన ఇంటి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.6 గ్యారంటీ అమలు చేస్తామని ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు.గ్యారంటీలకు అర్థం తెలియని వాళ్లు కాంగ్రెస్‌లో ఉన్నారని అందుకే వారు అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని, సంవత్సరకాలం గడిచిన ఇచ్చిన హామీలు అమలుకాలేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మేడిగడ్డ ప్రాజెక్టును వెంటనే రిపేరు చేయాలని రానున్న రోజుల్లో ప్రాజెక్టుకు ఏమైనా సంభవిస్తే పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాన్ని దేనిని అన్నారు.ఈ సమావేశంలో జడ్పీ మాజీ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు ప్రవీణ్, కుంభాల మల్లారెడ్డి, మాట్ల మధు, బొల్లి రామ్మోహన్, గుండ్లపల్లి పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో క్రీడా ప్రతిభ వెలికితీత

### - మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**సూర్య, ఇల్లంతకుంట**



గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో గల క్రీడాప్రతిభను వెలికితీసేందుకు టోర్నమెంట్ తోడ్పడతాయని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో ఇల్లంతకుంట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన ఎమ్మెల్యే క్రికెట్ కప్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు ఈ క్రీడాపోటీలు తోడ్పతాయన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి భిన్నంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడారంగ అభివృద్ధికి చిత్తశుద్ధితో పాటుపడుతున్నారని, అందులో భాగంగానే ప్రతీ జిల్లా కేంద్రంలోనే కాకుండా నియోజకవర్గ కేంద్రాల్లో స్టేడియాలను ఏర్పాటుకు పూనుకున్నారని గుర్తు చేశారు. టోర్నమెంట్ లో పాల్గొనే క్రికెటర్లు క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే క్రీడాకారులను పరిచయం చేసుకోవడమే కాకుండా, తొలుత బ్యాటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్ పర్సన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి,మాజీ ఎంపిపి లు వూట్కూరి వెంకట రమణారెడ్డి,గుడిసె ఐలయ్య యాదవ్,ఏఎంసి మాజీ చైర్మన్ మామిడి సంజీవ్,మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి.రాఘవరెడ్డి,నియోజవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసుల వెంకటి,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్,ఏఎంసి వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్,డైరెక్టర్లు మచ్చ రాజేశం, రజనీకాంత్, వెంకటరెడ్డి, మామిడి నరేష్, జమాల్, నర్సింగం, నారాయణ, ప్రదీప్ రెడ్డి, అమర్, మామిడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రసాయనిక మందులు పిచికారిలో రైతులు జాగ్రత్తలు పాటించాలి

### - మండల వ్యవసాయాధికారి సురేష్ రెడ్డి

**సూర్య, ఇల్లంతకుంట**



పంటలపై రసాయనిక మందులు పిచికారి చేసే సమయంలో రైతులు అత్యంత జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయాధికారి సురేష్ రెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని పొత్తూరు గ్రామ రైతు వేదిక రైతులకు రసాయన మందులు పిచికారి చేసే విధానంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మందులు పిచికారి చేసేటపుడు మాస్క్, కళ్లద్దాలు, చేతి గ్లోవ్స్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.అజాగ్రత్త వహించినట్లయితే వాటి విష ప్రభావం వల్ల చర్మ వ్యాధులు,శ్వాస సంబంధ వ్యాధులు దీర్ఘకాలంలో క్యాన్సర్ వచ్చే ప్రమాదం వుంటుందని తెలిపారు.రైతు సుభిక్షింగా వుంటేనే దేశానికి అన్నం పెడుతారన్నారు. కోరమండల్ వారి తరఫున రైతులకు సేఫ్టీ కిట్స్ అందజేశారు.ఏరియా మేనేజర్ ప్రేమ్ సాయినాథ్, వ్యవసాయ విస్తరణ అధికారి లలిత,గ్రామస్థులు,రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా కాలభైరవ స్వామి జయంతి ఉత్సవాలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



కాశీ క్షేత్ర పాలకుడైన శ్రీ కాళ భైరవ స్వామి జయంతి ఉత్సవాలను సిరిసిల్ల పట్టణంలోని శ్రీ రుక్మిణి విఠలేశ్వర భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు.సిరిసిల్ల క్షేత్రపాలకునిగా కష్ట నష్ట నివారణ కొరకు శ్రీ గాంధీనగర్ రుక్మిణి విఠలేశ్వర భక్తాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ కాళ భైరవ స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించుకొని నిత్యం పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోమవారం మార్గశిర మాస బహుళ అష్టమి శ్రీ కాళ భైరవ స్వామి వారి జయంతి సందర్భంగా శ్రీ భక్తాంజనేయ,రుక్మిణి విఠలేశ్వర,కాలభైరవ స్వామి దేవస్థానం గాంధీనగర్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 9 గంటలకు స్వామివారికి జలాభిషేకం అనంతరం 10 గంటలకు కాలభైరవ స్వామి ఉత్సవమూర్తిని సిరిసిల్ల పుర వీధులలో పల్లకిలో ఊరేగించారు. అనంతరం ఆలయంలో అన్న ప్రసాద వితరణ చేపట్టారు.ఇట్టి కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు వడ్లకొండ ఆనందం,ఉపాధ్యక్షులు కోడం అమర్నాథ్,కార్యదర్శి కుడిక్యాల శంకర్,స్థానిక వార్డు కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ పూర్ణచందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్,మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్, కౌన్సిలర్ దార్ల అరుణ లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి పత్తిపాక వేణుగోపాల్, కోశాధికారి కొమాకుల ఆంజనేయులు, శ్రీపతి పరుశురాం, పంతం రవి, కోడం నారాయణ, తడుక విశ్వనాథం, అంకారపు జ్ఞానోభ, అంకారపు కృష్ణహరి, గెంట్యాల గోపి, వావిలాల ఆనందం, ముదిగంటి వేణు, మ్యాన రాంప్రసాద్, రాపెల్లి సంతోష్, అన్నల్దాస్ రాకేష్ , భక్తులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు ప్రోత్సాహకం

**సూర్య, గంభీరావుపేట**



ప్రభుత్వ పాఠశాల నుండి కొత్తపల్లి గ్రామీ ణ క్రీడాకారులు తమ నైపుణ్యంతో గుర్తింపు తెచ్చుకుని త్రో బాల్ క్రీడలను జాతీయస్థా యిలో ఆడటానికి ఎంపిక కావడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం నిధుల నుండి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా క్రీడాకారుల ను ప్రోత్సహించడానికినుమారు రూ. 40వేల విలువగల క్రీడా కిట్లను అలాగే కోయంబత్తూరులో ఈనెల 28న జరిగే త్రో బాల్ పోటీలకు వెళ్లడా నికి క్రీడాకారులకు ప్రయాణ ఖర్చులకు గాను సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి రూ. 10వేలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ స్థానిక నాయకులతో కలిసి క్రీడాకారులకు అందించారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అన్ని రకాల క్రీడాకారులను ప్రోత్స హిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధి కార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు గంగి స్వామి, కొత్తపెల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్, నాయకులు గుర్రం రాజాగౌడ్, రాజనర్సు గోపాల్ రెడ్డి, విట్టల్ గౌడ్, అజాం మహిపాల్, శ్రీని వాస్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్‌లో ముందస్తుగ క్రిస్మస్ సంబరాలు

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఏసుక్రీస్తు రాకడ గురించి, ఆయన జీవిత విశేషాలు గురించి చిన్నారులచే రకరకాల వేషధారణలతో చక్కగా తయారు చేయించారు. ఈ వేడుకల్లో విద్యార్థుల నృత్యాలు, ఉపాధ్యాయులు పాడిన పాటలు ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డి సురేష్ కుమారి మాట్లాడుతూ లోక రక్షణ కొరకు ఏసుప్రభు జన్మించి ఎన్నో గొప్ప కార్యాలు చేసి, పాపములు చేసిన వారిని క్షమించి, వారికి సన్మార్గాలను నేర్పిన గొప్ప కరుణామయుడు దయామయుడని కొనియాడారు. యేసు ప్రభువుతో సిలువను మోయిస్తూ, ముళ్ళ కిరీటంతో ఇబ్బంది పెట్టి కొరడాలతో కొడుతూ ఉంటే రక్తాలు కారుతూ, ఉన్న వాటన్నింటినీ ప్రేమగా స్వీకరించి ప్రేమ మయుడు అని చాటి చెప్పారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం ముద్రకోల రాజు, డీన్ అంజయ్య ఇన్చార్జులు అరుణ్, రజిత, ప్రవళిక, మమత పిఈటిలు సుధాకర్, మారుతీ ఏవో, సుధీర్ విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ధర్మపురి పట్టణ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య, ధర్మపురి:**
పట్టణ కేంద్రంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రభుత్వ అభివృద్ధి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం మండల నాయకులు, అధికారులతో కలిసి ధర్మపురి పట్టణంలో పర్యటించి పట్టణ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, రామ లింగేశ్వర స్వామి వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోదావరి పరివాహక ప్రాంతాన్ని, మార్కెట్ సముదాయాన్ని పరిశీలించి పారిశుద్ధ్య పనులపైన అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గోదావరి నదిలో డ్రైనేజీ నీరు కలవకుండా ఎస్టిపి నిర్మాణానికి పరిపాలన అనుమతుల కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. అదే విధంగా కూరగాయలు అమ్మే వారికి ఇబ్బందులు



కలగకుండా వెజ్, నాన్ వెజ్ మార్కెట్లో ఉన్న గద్దెలను కూడా కూల్చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ధర్మపురి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు వసతి విషయంలో ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అలయ అధికారులకు సూచించారు. గత పాలకులు కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేయక పనులు అసంపూర్తిగా ఉండిపోయాయని, దాన్ని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బిల్లులు విడుదలకు కృషి చేస్తానన్నారు. మాత శిశు ఆసుపత్రి మిగులు పనులను పూర్తి చేయించి త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. ఆటో డ్రైవర్లు ఆటో స్టాండ్ కావాలని, బస్ స్టాండ్ అవరలో కొంత స్థలం ఉందని మా దృష్టికి తీసుకురావడం జరిగిందని దానికి కూడా సంబంధిత అధికారులతో సంప్రదిస్తామన్నారు. అయోధ్య నుండి పాదయాత్రగా ధర్మపురి పుణ్య క్షేత్రానికి చేరుకున్న శ్రీరామ చంద్రుడి పాదుకలను ఆయన దర్శించుకున్నారు. శ్రీరామ చంద్రుడి, లక్ష్మీ నరసింహ స్వామి వారి కృప, కటాక్షాలు నియోజకవర్గ ప్రజానీకం పైన ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. రామాలయ ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులో ఎటువంటి కార్యక్రమం చేపట్టిన వారికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, నాయకులు సుముఖ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంస్థ మనుగడలో ఉండాలంటే ప్రతి ఉద్యోగి భాద్యతతో మెలగాలి

## - ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**
సింగరేణి సంస్థ మనుగడలో ఉండాలంటే ప్రతి ఉద్యోగి భాధ్యతతో మెలగాలి ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య అన్నారు. ఆర్జీ-2 ఏరియాలో సింగరేణి దినోత్సవ వేడుకలు ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియం నందు ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ఘనంగా ప్రారంభించారు. వేడుకల్లో భాగంగా మొదట ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసి ఉద్యోగులందరికీ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి జీఎం ఆఫీస్ ఉద్యోగులతో పంచుకున్నారు. అనంతరం డా..ఏపీజే అబ్దుల్ కలాం స్టేడియం నందు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ప్రారంభించారు. మన సింగరేణి సంస్థ అనేక ఒడిదుడుకులు అధిగమించి, అధునాతన సాంకేతిక పద్ధతులను అనుసరిస్తూ ముందుకు సాగుతుందని, మన సంస్థ పది కాలాలపాటు మనుగడలో ఉండాలంటే ప్రతి ఒక్క ఉద్యోగి భాధ్యతతో విధులు నిర్వహించాలని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. మన ఏరియాకు కేటాయించిన లక్ష్యాలను రక్షణతో సాధించాలని వారు అన్నారు. సాయంత్రం జరిగే ప్రధాన వేడుకలలో ఉత్తమ ఉద్యోగులకు సన్మానం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర గ్రామాల ప్రజలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెస్క్యూ జనరల్ మేనేజర్ కె.శ్రీనివాస్ రెడ్డి, ఏరియా సేవా అధ్యక్షురాలు వనజ వెంకటయ్య, ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ శ్యాంసన్, అధికారుల సంఘం అధ్యక్షుడు %d% ఓసీపీ-3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఎస్ఓటు జియం ఏ.రాముడు, వికేపి ప్రాజెక్ట్ అధికారి ఏ.నెహ్రూ, ఏరియా ఇంజనీర్ నరసింహారావు, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, డిజిఎం(సివిల్) ధనుంజయ, డిజిఎం పర్సనల్ %d% అధికార ప్రతినిధి ఎన్.అనిల్ కుమార్, డిజిఎం వర్క్ షాప్ ఎర్రన్న, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, డిజిఎం నిమ్ ఎస్ఓఏం హుస్సేన్, గ్రూప్ ఇంజనీర్ చంద్ర శేఖర్, ఏరియా సర్వే అధికారి బుక్క దేశాయి, ఏఆర్ఎస్ సూపరింటెండెంట్ మాధవరావ్, మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్, క్వాలిటీ మేనేజర్ సుభాష్, ఎస్ఇ పర్చేజ్ వందరీనాథ్, ఏంవిటిసి మేనేజర్ మురళీకృష్ణ,పర్యావరణ అధికారి వేణు, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత, డివైపిఎం వేణుగోపాల్, వంశీధర్, ఫారెస్ట్ అధికారి నవీన్ కుమార్, మరియు ఆర్జీ-2 ఏరియాలోని వివిధ విభాగాల అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు, లేడీస్ క్లబ్ సభ్యులు, సేవ సభ్యులు, పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.



# వరి నారు మడిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**సూర్య, హుజురాబాద్ రూరల్**
యాసంగి వరి సాగు రైతులు నారు మడిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ విస్తరణ అధికారి పొద్దుటూరి సతీష్ రెడ్డి అన్నారు. సోమవారం హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో అంబాల ప్రభాకర్ రైతు నారు మడిలో నారును పరిశీలించి పలు సూచనలు చేశారు. వరి నారు దశలో తక్కువ ఉష్ణోగ్రతల కారణంగా ఆకులు పసుపు రంగులోకి మారుతున్నాయని, నారు దశలో చలి సమస్య అధిగమించడానికి రాత్రి వేళల్లో నీరు తీసి, ఉదయాన్నే కొత్త నీరు పెట్టాలని అన్నారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ తునికి రవి, రైతులు ఉన్నారు.

# సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షలు

## - ఉత్పత్తి భాగ్యస్వామ్యమవుతూ సేవా కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీయం

## - ఏస్ఓటు జీఎం గుంజపడుగు రఘుపతి

**సూర్య, సెంటినరీ కాలనీ**
సింగరేణి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సింగరేణి యువ బలగం రామగుండం రీజియన్ వారి ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి మైదానం నందు ఉదయం 7గంటలకు



ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య చే దాదాపు వంద మందికి ఉచితంగా షుగర్ పరీక్షలు చేసి వారికి ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్జీ-3 ఏరియా ఎస్ఓటు జిఎం గుంజపడుగు రఘుపతి మాట్లాడుతూ సింగరేణి లో పనిచేసే యువ కార్మికులు అటు రక్షణ కూడిన ఉత్పత్తి లో కృషి చేయడంతో పాటు, సామాజిక బాధ్యతగా కార్మికులు అంత ఒక బృందంగా ఏర్పడి ప్రతి నెల ఒక వంద రూపాయలు జమ చేస్తూ వచ్చిన మొత్తాన్ని సేవా కార్యక్రమాలకు ఉపయోగించడం చాలా సంతోషకరమైన విషయం అని, షుగర్ పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ శరణ్య ను అభినందిస్తూ, సింగరేణి యువ బలగం టీం సభ్యులు గతంలో నిరుపేద కుటుంబానికి నిత్యావసర వస్తువులు, ఒక కాంట్రాక్టు కార్మికుడికి వైద్య ఖర్చులు నిమిత్తం సహాయం చేయడం, అలాగే ఇటీవల నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి చనిపోతే వారి కుటుంబానికి కొంత ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ఇలాంటి మంచి కార్యక్రమాలను భవిష్యత్తులో ఈ యొక్క బృందం సంఖ్య పెరిగి ఇంకా ఉన్నతమైన సేవ కార్యక్రమాలు చేయాలని సింగరేణి యువ బలగం టీం సభ్యులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని, ఈ యొక్క బృందానికి మా యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, సురేష్,సంతోష్, శేషీ కుమార్, మారుతి,బెల్లం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

## - వి. ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**
రైతు సంక్షేమానికి రుణమాఫీ చేయడమే కాకుండా బోనస్ ఇచ్చి తమ చిత్తశుద్ధిని నిలుపుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. ప్రణవ్ బాబు అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రైతు దినోత్సవ సందర్భంగా వేడుకలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి రైతుల ప్రయోజనం కోసం అనేక నిర్ణయాలు తీసుకుందని అన్నారు. గతంలో కంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలం నుండి రైతుల సంక్షేమానికి కృషి చేసిందని, దాంట్లో భాగంగానే దేశంలో ఏ ప్రభుత్వం చేయనటువంటి విధంగా రైతులకు రుణమాఫీ చేసి వారి రుణాన్ని తీర్చుకుందని, అలాగే సన్న రకాలు వేసిన ప్రతి రైతుకు మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలబడ్డామని, అంతే కాకుండా వచ్చే సంక్రాంతి నుండి గతంలో ఇబ్బడి ముబ్బడిగా ఇచ్చినటువంటి రైతుబంధు నిధులను పక్కదారి పట్టకుండా రైతు భరోసా పేరుతో పక్కగా ఇస్తున్నామని అన్నారు. రైతులకు నాణ్యమైన కరెంట్ ఇచ్చి వారికి బాసటగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు నాగలిని బహూకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ మిగతా రైతులకు ఆదర్శం

**సూర్య, సెంటినరీ కాలనీ**
రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన రైతు వేముల వెంకటేశ్వర్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ మంచి దిగుబడులు పొందుతూ మిగతా రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నాడని కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ రాజి రెడ్డి అన్నారు. కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవం మరియు జాతీయ రైతుల దినోత్సవం సందర్భ ంగా కలవచర్ల రైతు వేముల వెంకటేశ్వర్లు ని సన్మానించారు. గత పది సంవత్సరాలుగా కృషి విజ్ఞాన కేంద్రం



సాంకేతిక సహకారం తో వివిధ పంటలలో కొత్త రకాలను, సంకరాలను సాగు చేస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ మంచి దిగుబడులు పొందుతూ మిగతా రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు కావున కృషి విజ్ఞాన కేంద్రం అతనిని మిలీనియం ఫార్మర్ ఆఫ్ ది ఇయర్ కి నామినేట్ చేయడం జరిగింది. ఇందులో భాగంగా జాతీయ వ్యవసాయ పరిశోధన మండలి వారు రైతు అవలంబిస్తున్న వివిధ పంటలలో కొత్త సాంకేతికతను మరియు కృషి విజ్ఞాన కేంద్రం సహకారం ని గుర్తించి మిలీనియం ఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకి వేముల వెంకటేశ్వర్లు ని ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్, విశ్వవిద్యాలయ యూనివర్సిటీ ఆఫీసర్స్, శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# నాటి పివి ఆర్థిక సంస్కరణలతో పరుగులు పెడుతున్న నేటి దేశ ప్రగతి

**- సుడా చైర్మన్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి.నరసింహా రావు వర్ధంతి సందర్భంగా నేడు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరేపెల్లి మోహన్ హాజరై పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ బహుభాషా కోవిదులుగా, ఆర్థిక సంస్కరణల సృష్టికర్తగా, ఒక తెలుగు వాడిగా ముఖ్యమంత్రి నుండి ప్రధాన మంత్రి స్థాయి వరకు ఎదిగిన గొప్ప వ్యక్తి పీవీ నరసింహారావు. స్వాతంత్ర్య అనంతరం బంగారం తాకట్టు పెట్టుకునే స్థాయికి దిగజారిపోయిన



దేశాన్ని, ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి ప్రగతి పథంలో నడిపించిన మేధావి ఆయన., ఒక తెలుగు వాడిగా, బహుభాషా కోవిదునిగా ఈ దేశానికి ఎంతో సేవ చేసి మన కీర్తిని ప్రపంచ పటంలో నిలిపిన అపరచానిక్యుడు. వారు ఈ కరీంనగర్ జిల్లాకు చెందిన వ్యక్తిగా కీర్తి గడించడం మనందరికీ గర్వకారణం, సూర్య చంద్రులు ఉన్నంతవరకు వారి పేరును ప్రపంచం మరవదని వారిని స్మరించుకుంటూ నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో వారి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగిందని, పీవీ నరసింహారావు లక్ష్యాలను నెరవేర్చడానికి వారి వారసులుగా మేమంతా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, వెన్న రాజమల్లయ్య, బొబ్బిలి విక్టర్, గడ్డం విలాస్ రెడ్డి, కామిడి రాం రెడ్డి, రామిడి రాజిరెడ్డి, రామిడి తిరుపతి రెడ్డి, పెద్దిగారి తిరుపతి, నూనె గోపాల్ రెడ్డి, మెతుకు కాంతయ్య, పడిశెట్టి భూమయ్య, మాధాసు శ్రీనివాస్, వీర దేవేందర్, మూల జైపాల్, జొన్నల రమేష్, వంగల విద్యాసాగర్, దన్న సింగ్, సిరిపురం నాగప్రసాద్, కుంభాల రాజకుమార్ , పర్వతం మల్లేశం, బత్తుల రాజకుమార్, అస్తపురం తిరుమల, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి సాగుకు ఎల్ఎండి నీటిని విడుదల చేయాలి

**సూర్య, హుజురాబాద్**

యాసంగి నాట్ల కోసం నీటి లభ్యత లేక రైతులు ఆందోళన చెందుతున్నారని, వెంటనే ఎల్ఎండి కాలువ నీటిని విడుదల చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుంద రెడ్డి అన్నారు. సోమవారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ యాసంగి సీజన్ ప్రారంభమై నారు మడులు ఎదిగినప్పటికి రైతాంగం నాట్లు వేసుకోవాలంటే నీటి కొరతతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. నీరు విడుదల చేయడం వల్ల రైతులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. హుజురాబాద్ పట్టణ కేంద్రంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం పూర్తయినటు వంటి డబల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన పేద వారికి వెంటనే కేటాయించాలని, ఇది చేయకుండా కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకున్నప్పటికీ,



ఉత్సవాలు జరుపుకుంటుంది తప్ప, ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ పూర్తి స్థాయిలో అమలు చేయడంపై దృష్టి పెట్టకపోవడం సరైంది కాదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే తో కాలం వెళ్లదీసే కార్యక్రమం చేపడుతుందని, దీనిలో సర్వే ఎంటర్ చేయడంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని, దీనిపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు వస్తున్నాయని ఆరోపించారు. ఎన్నికల ముందు అనేక హామీలను ఇచ్చి గెలిచిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్థానిక నియోజకవర్గ ప్రజల సమస్యలపై పోరాడకుండా, ఓట్లేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండకుండా, నిరంతరం బిఆర్ఎస్ పార్టీ, కేటీఆర్, కేసిఆర్ సమస్యలు ఉన్నట్టు, వారి కోసమే పని చేస్తున్నడూ అనే భావన ప్రజల్లో విస్తృతంగా చర్చ జరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ ప్రజల సమస్యలపై ఎమ్మెల్యే దృష్టి పెట్టాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన పార్టీ ఎమ్మెల్యే గెలవలేదులే అనే విధంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం దృష్టి సారించడం లేదని ఆరోపించారు. సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రానున్న రోజులలో మండల ప్రజా సమస్యలపై పోరాటాలు, ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం హుజురాబాద్ మండల కార్యదర్శి కొప్పుల శంకర్, కదిరే రమేష్, కొంకట చంద్రయ్య, రాచపల్లి సారయ్య, దొడ్డ రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి పివి చేసిన సేవలు మరువలేనివి

**- వొడితల ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్**

క్లిష్ట పరిస్థితుల్లో దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి దేశం పేరును చిరస్థాయిగా నిలిచిన పివి నరసింహారావు సేవలు మరువలేనివని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. సోమవారం పివి 20వ వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, అంబేద్కర్ చౌరస్తా వద్ద, సింగాపూర్ కిట్స్ కాలేజీలో వేరువేరుగా జరిగింది. ఈ సందర్భంగా వారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రణవ్ బాబు మాట్లాడుతూ బహుభాషా కోవిదుడుగా పేరుగాంచి కార్యకర్త స్థాయి నుండి ప్రధాని వరకు పనిచేసిన వ్యక్తి అని, విద్యా వ్యవస్థలో నవోదయ పాఠశాలను నెలకొల్పి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తోడ్పాడని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**- పివి సేవా సమితి ఆధ్వర్యంలో......**

మాజీ ప్రధాని స్వర్గీయ పివి 20 వ వర్ధంతి వేడుకలు పివి సేవా సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద జరిగాయి. ఈ సందర్భంగా పివికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సాగి వీరభద్ర రావు, తూము వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బత్తుల మనోజ్, వైద్యుల రామలింగా రెడ్డి, తోగరు విద్యాసాగర్, పిడి రాజిరెడ్డి, సంపత్ రావు, వేల్పుల ప్రభాకర్, వేల్పుల రత్నం, పంజాల సుధాకర్, కాసర్ల శ్రీహరి, కర్నెకంటి సదానందం, ముక్కెర కన్నయ్య, రావుల తిరుపతి రెడ్డి, అంబరీష్, నమశ్శివాయ, చంద్రశేఖర్, పసుల స్వామి,



తనుగుల వినోద్ తదితరుల పాల్గొన్నారు.

**- కిట్స్ కళాశాలలో....**

మాజీ ప్రధాని పివి వర్ధంతి వేడుకలు సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ కె. శంకర్, రిజిస్ట్రార్, డాక్టర్ వి. రాజేశ్వరరావు, డాక్టర్ అనిల్, డి. వేణుగోపాల్, డాక్టర్ రమేష్, డాక్టర్ కె. రవీంద్రబాబు, డాక్టర్ కె. ప్రవీణ్ కుమార్ రావు, డాక్టర్ శశికళ, డాక్టర్ కే. విజయ లక్ష్మి, పి. శ్రీనివాస్, ఇందుర్తి నరేష్ కుమార్, విజయేందర్ గుప్తా, ఐవి రమేష్ కుమార్, రమణారావు, పాల్గొన్నారు.

## యుటిఎఫ్ విద్య వైజ్ఞానిక సదస్సులను జయప్రదం చేయండి

**- యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్**

**సూర్య, చొప్పదండి**

నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 28,29,30 న మూడు రోజుల పాటు నిర్వహించే టిఎస్ యుటిఎఫ్ విద్యా వైజ్ఞానిక మహాసభలకు ఉపాధ్యాయులు విద్యారంగ అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ పిలుపునిచ్చారు. విద్యా రంగం ఎదుర్కొంటున్న సవాళ్ళు,ప్రభుత్వ విద్య బలోపేతంపై విస్తృత స్థాయి చర్చ లో పలువురు మేధావులు వక్తలు ప్రసంగిస్తారన్నారు.ఇట్టి సదస్సుకు తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,ఆర్ అండ్ బి మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి,పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఇ వి నరసింహారెడ్డి మరియు పార్లమెంట్ సభ్యులు,శాసనసభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నార్నారు.సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి సమ్మె విరమించేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.సదస్సు గోడపత్రికను రాగంపేట కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్ రావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు ఎల్లయ్య,భవిత మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## జిల్లా ఎడిటర్స్ కార్యవర్గం ఎన్నిక - అధ్యక్షులుగా రవికుమార్

**సూర్య-పెద్దపల్లి రూరల్**





పెద్దపల్లి జిల్లా ఎడిటర్స్ అసోసియేషన్ ఎన్నిక బాలసాని వెంకటేష్, మల్లె బోయిన శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో జిల్లా ఎడిటర్స్ కార్యవర్గం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన పెద్దపల్లి జిల్లా ఎడిటర్స్ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. జిల్లాలో పత్రిక సంపాదకులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. సమస్యల సాధన కోసం ఐక్యంగా ఉండాలని తీర్మానించారు. అనంతరం పెద్దపల్లి జిల్లా ఎడిటర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవకం ఎన్నుకున్నారు. పెద్దపల్లి జిల్లా ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా చేగొండ రవి కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా కొల్లూరు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఎన్ డి తివారి, కోశాధికారిగా బొల్లం వేణు, ప్రచార కార్యదర్శిగా పల్లె శాంతిరాజ్, కార్యవర్గ సభ్యులుగా మల్లెబోయిన శ్రీనివాస్, బాలసాని వెంకటేశం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడ్డ అధ్యక్షులు చేగొండ రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.

## రైతు నేస్తం పురస్కారానికి పుల్లూరి రాజ్యలక్ష్మి ఎంపిక

**సూర్య, జమ్మికుంట**



తుమ్మేటి రఘోత్తమ రెడ్డి రైతునేస్తం పురస్కారానికి జమ్మికుంటకు చెందిన పుల్లూరి రాజ్యలక్ష్మి ఎంపికయ్యారు. 2021 నుంచి రైతు నేస్తం ఫౌండేషన్ వారు ఈ అవార్డును ప్రధానం చేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో మిద్దెతోటలు, పెరటి తోటలు చేస్తూ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్న వారికి ఈ అవార్డులు ప్రదానం చేస్తున్నారు. విషరసాయనిక ఎరువులు పురుగుమందులు వాడని ఆహార దినుసులు, కూరగాయలు, ఆకుకూరలు పండించడాన్ని రైతునేస్తం ప్రోత్సహిస్తున్నది. గత 10 సంవత్సరాలుగా తుమ్మేటి రఘోత్తమ రెడ్డి మిద్దెతోటలను పెరటి తోటలను విరివిగా ప్రచారం చేస్తున్నారు. ఆయన పేరున రైతున్నేస్తం ఒక అవార్డును నెలకొల్పింది. సోమవారం గుంటూరు సమీపంలోని కొర్నపాడు లో రైతు నేస్తం కార్యాలయ ఆవరణలో జరిగిన అవార్డు ప్రధాన కార్యక్రమం జరిగింది. ఇందులో రెండు రాష్ట్రాల నుంచి 29 మందికి బెంగుళూరుకు చెందిన ఒకరికి అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర ప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సి.హెచ్ ద్వారకా తిరుమల రావు, ఐ.పి.ఎస్ విశిష్ట అతిథిగా ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు ఆత్మీయ అతిథిగా తుమ్మేటి రఘోత్తమ రెడ్డి పాల్గొన్నారు. రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ పద్మశ్రీ అవార్డు గ్రహీత యడ్లపల్లి వేంకటేశ్వర అధ్యక్షత వహించారు.

## చొప్పదండిలో ఘనంగా మాజీ ప్రధాని పీవీ వర్ధంతి

**సూర్య, చొప్పదండి**



మాజీ ప్రధాని, భారతరత్న పివి. నరసింహారావు వర్ధంతి చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పీవీ చేసిన సేవలు చిర స్థాయిగా నిలిచి పోతాయన్నారు. అనంతరం జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకుని పంట సాగులో ఆధునిక పద్ధతులు అవలంబిస్తూ అధిక దిగ బడులు తీస్తున్న పలువురు రైతులను కాంగ్రెస్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పట్టణంలోని సెయింట్ మదర్ థెరిసా పాఠశాలలో నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ముద్దం తిరుపతి, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం రమేష్ గౌడ్, చిలుక సంజీవ్, చిలుముల్ల స్వప్న, గుంటి స్వరూప, గర్వకుర్తి సునీత, ఈర్ల స్వామి, చుప్ప శ్రీనివాస్, జక్కుల అనిల్ కుమార్, పత్తిపాక నరేష్, పాలూరి ప్రసాద్, గాజంగి రాములు, నల్లాల అఖిల్, బూస భీమయ్య, కను మల్ల రాజశేఖర్, ఇరుకుల్ల సంతోష్, తోడేటి విద్యాసాగర్, నెల్లి సంతోష్, యామ తిరుపతి, చీకట్ల రాజశేఖర్, బొడిగె తిరుపతి, శంబయ్య పాల్గొన్నారు.

### చింతకుంట గ్రామాన్ని

# కార్పొరేషన్‌లో కలపడానికి తక్షణమే నిలిపివేయాలని రాస్తారోకో

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

చింతకుంట గ్రామాన్ని కరీంనగర్ కార్పొరేషన్ లో కలపడానికి తక్షణమే నిలిపివేయాలని కోరుతూ చింతకుంట కెనాల్ వద్ద చింతకుంట గ్రామ ప్రజలు మరియు ఉపాధి హామీ కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున రాస్తారోకో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూక్యా తిరుపతి నాయక్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా గ్రామ సభ నిర్వహించ కుండా ఏకపక్షంగా దొడ్డుదారిలో కరీంనగర్ కార్పొరేషన్ లో విలీనం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కరీంనగర్ కార్పొరేషన్ లో విలీనం కావడం వల్ల ఉపాధి హామీ కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని దాదాపు 1000 మంది కుటుంబాలు రోడ్డు మీద పడే పరిస్థితి ఏర్పడుతుందని అదేవిధంగా ఇంటి టాక్స్ అయినా అభివృద్ధి విషయంలో కూడా పూర్తిగా వెనుకబడి అభివృద్ధి కుంటుపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మరోపక్క రియల్ ఎస్టేట్ పెరిగి



సామాన్యులు భూమి కొనలేని పరిస్థితి ఏర్పడుతుందని ఇది ముమ్మాటికీ చింతకుంట ప్రజలకు ఇబ్బంది తప్ప కరీంనగర్ మున్సిపల్ తో కలవడం వల్ల ప్రజలకు జరిగే లాభం ఏమీ లేదని గ్రామపంచాయతీ ఉండటం వల్ల కేంద్ర ప్రభుత్వ నిధులు రాష్ట్ర ప్రభుత్వ నిధులు గ్రామపంచాయతీ నిధులతో అభివృద్ధి చేయడానికి దోహదపడుతది తప్ప కార్పొరేషన్ విలీనం ద్వారా అది సాధ్యం కాదని ఇప్పటికే గతంలో విలీనమైన గ్రామాలను పట్టించుకోకుండా అక్కడున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురై అనేక సమస్యలతో సతమవుతావుతున్నారని వారికే సరైన నిధులు లేక ఇబ్బందులు పడతా ఉంటే చింతకుంట గ్రామాన్ని కరీంనగర్లో కలపడం మూలంగా మరింత అభివృద్ధి కుంటుబడి మరి ప్రజల తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యే అవకాశం ఉందని అన్నారు. ఈ సందర్భంగా తెలియజేస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ విలీనియప్రక్రియను ఆపివేయాలని తక్షణమే ముఖ్యమంత్రితో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి విలీనియా ప్రక్రియను తక్షణమే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువ మోర్చా అధ్యక్షులు రేణయ్య,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రేణిగుంట రాజు, రైతు సంఘం అధ్యక్షులు శంకరయ్య,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సోమిరెడ్డి లచ్చిరెడ్డి,సోషల్ వర్కర్స్ కరుణాకర్,బీఆర్ఎస్ నాయకులు చెట్టుపల్లి నరేందర్, తిరుపతి గౌడ్ , వాజిద్, రైస్, అంజయ్య, ఎల్లయ్య, మల్లయ్య,, చింతకుంట గ్రామ ప్రజలు ఉపాధి హామీ కార్మికులు దాదాపు 300 మంది పాల్గొన్నారు.

# స్థలం ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్ళు...

### - అర్హులను గుర్తించేందుకు మున్సిపల్ అధికారుల సర్వే..మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ

**సూర్య మెట్‌పల్లి:-**

ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం నమోదు చేసుకున్న వారికి ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థలం ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్లు వస్తుందని ఇంటికి మున్సిపల్ అధికారులు వచ్చి సర్వే చేస్తారని మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది.ఈ సాధరణ సమావేశంలో 15 అంశాలను కౌన్సిల్ ముందు ఉంచగా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఐదో వార్డు కౌన్సిలర్ లంక గంగాధర్ మాట్లాడుతూ ఆరాపేటలో అంబేద్కర్ విగ్రహానికి పెయింటింగ్ వేయాలని కోరారు.18 వ వార్డు కౌన్సిలర్ చెట్లపల్లి మీనా సుఖేందర్ గౌడ్ మాట్లాడుతూ



మార్కెట్ రోడ్ నుండి సిసి రోడ్డు చెడిపోవడం వలన వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందని నూతన రోడ్డు వేయాలని, త్వరగా మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మత్తులు చేపట్టాలని కోరారు.ఐదో వార్డు కౌన్సిలర్ బంగారు కాళ్ళ కిషోర్ రేణుక ఎల్లమ్మ గుడి దగ్గర బోరు రిపేరు చేయాలని.నాలుగో వార్డ్ కౌన్సిలర్ అంగడి పురుషోత్తం వార్డులలో లైట్లు అలాగే మిషన్ భగీరథ నూతన కనెక్షన్లు ఇవ్వాలని. 23వ కౌన్సిలర్ ఒజ్జల బుచ్చిరెడ్డి అన్ని వార్డులలో లైట్లు వెలిగేలా చూడాలని కౌన్సిల్లో అధికారులను కోరారు.ఈ సాధరణ సమావేశంలో పట్టణములోని అంబేద్కర్ స్టేడియం వద్ద ప్రధాన మురికి కాలున అనుసంధానించు మురికి కాల్వ నిర్మించుటకు 10 లక్షల రూపాయలు 15వ ఆర్థిక సంఘం నిధులు, పట్టణంలోని వివిధ వార్డులలోని ప్రభుత్వ కార్యాలయాల నందు ఇంకుడు గుంతలు నిర్మించుటకు 5 లక్షల రూపాయలు 15వ ఆర్థిక సంఘం నిధులు, అలాగే 4వ వార్డులోని ముద్దం ప్రసాద్ ఇంటి నుండి భారతి సర్కిల్ రోడ్ వరకు మురికి కాల్వ నిర్మించుటకు 1.80 లక్షల రూపాయలు 15వ ఆర్థిక సంఘం నిధులు కేటాయించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, కమిషనర్ టి మోహన్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలి.

### - డబ్ల్యూ.ఏ.టి.జి ఆధ్వర్యంలోవాటర్ ప్యూరిఫైయర్ అందజేత.

### - సంస్థను అభినందించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్ కు వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ దాదాపు లక్ష 5వేల రూపాయల విలువ గల రిఫ్రిజిరేటర్,వాటర్ ప్యూరిఫైయర్ ను అందజేయగా వాటిని తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి పిలుపు నిచ్చారు. వాషింగ్టన్ లో ప్రవాస తెలం గాణ వాసులు వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ ను 2014లో స్థాపించి,సంస్థ ద్వారా ప్రతి సంవత్సరం తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను అమెరికాలోని పిల్లలు తెలుసుకునేలా తెలంగాణ ఏర్పాటు దినోత్సవం,బతుకమ్మ సంబరాలు,వన భోజనాలు ఇతర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రతినిధి పన్యాల రాజశేఖర్ రెడ్డి తెలిపారు.వాటితోపాటు తెలంగాణ వ్యాప్తంగా వాట్ జీ హెరిప్ ప్రోగ్రాం ద్వారా ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయా లను అందజేస్తున్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని చైర్మన్ తిరుపతి రెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు.విదేశాలలో ఉండి కూడా వారు చదువుకున్న ప్రభుత్వ పాఠశాలలపై ప్రేమతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడు పన్యాల నాగార్జున్ రెడ్డిని,ఉపాధ్యక్షుడు రాజేష్ ను,ప్రధాన కార్యదర్శి ఐలేని గిరీష్ రావును మండల ప్రజలు అభినందిస్తున్నారు.పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పావని, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అర్జిత్ కౌర్, అసోసియేషన్ ప్రతినిధి పన్యాల రాజశేఖర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి వేణుగోపాల్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ సాంబారి బాబు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్,గజ్జెల రాములు,ఎలగందుల లక్ష్మణ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 25న సీఎం కప్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ సెలక్షన్స్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీఎం కప్ బాక్సింగ్ అండర్ 14, అండర్ 17 బాయ్స్ అండ్ గర్ల్స్ ,సీనియర్ మెన్ టోర్నమెంట్ ను కరీంనగర్ జిల్లా ఎస్.జి.ఎఫ్ మరియు కరీంనగర్ %ఋూ% ఆధ్వర్యంలో తేదీ డిసెంబర్ 25%ష్ట% రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం కరీంనగర్ లో నిర్వహించబడును .కావున ఉమ్మడి కరీంనగర్ జోన్ ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ లు పెద్దపల్లి ,జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల బాక్సింగ్ క్రీడాకారులు ఎలిజిబిలిటీ ఫార్మ్స్ తో ఉదయము 9 గంటలకు అంబేద్కర్ స్టేడియం కు తీసుకొని రాగలరు .ఇతర వివరాలకు సంపత్ కుమార్ ఉమ్మడి కరీంనగర్ బాక్సింగ్ సెక్రటరీ 9100668474 సంప్రదించగలరు.



# టీఎస్ యుటిఎఫ్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య కోనరావుపేట**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఆరవ విద్య వైజ్ఞానిక మహాసభల పోస్టర్లను ఎంఈఓ మురళి నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... నల్లగొండలో డిసెంబర్ 28,29,30 తేదీల్లో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలు జరగనున్నాయన్నారు. ఈ సభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ సభల్లో ప్రభుత్వ విద్యా రంగంపై మేధావులతో లోతైన చర్చ జరగనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గుండమనేని మహేందర్ రావు, మండల అధ్యక్షుడు వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి సంతోష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా అయ్యప్ప స్వామి శోభాయాత్ర

**సూర్య, వీణవంక**



అయ్యప్ప స్వామి శోభాయాత్రను సోమవారం ఆలయ అర్చకులు, గురు స్వామి ఫణిందర్ శర్మ ఆధ్వర్యంలో వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో పురవీధుల్లో అయ్యప్ప స్వాములు వైభవంగా నిర్వహించారు. స్థానిక అయ్యప్ప ఆలయంలో స్వామి వారికి ఉదయం ఆరట్టు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామి ఉత్సవ విగ్రహానికి దీక్షాపరులంతా చక్రస్నానాన్ని కన్నుల పండువగా జరిపించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు ఉయ్యాల చంద్రమౌళి, కాసనగట్టు కరుణాకర్, నల్ల రాజిరెడ్డి, నల్ల సమ్మిరెడ్డి, బుర్ర సాయి, సింగిరెడ్డి కిషన్ రెడ్డి, సింగిరెడ్డి అశోక్, గిరవేనా రవీందర్, వీరారెడ్డి, శశి కుమార్, సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావం తో పనిచేసే వారికే గుర్తింపు

**సూర్య, హుజూరాబాద్**



తన ఉద్యోగాన్ని ఉద్యోగంగా కాకుండా బాధ్యతగా అంకిత భావంతో నిర్వర్తించిన వారికే సరైన గుర్తింపు లభిస్తుందని పలువురు వక్తలు అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని గాంధీనగర్ ప్రభుత్వ పిఎస్ లో ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులకు వీడ్కోలు, సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇతర ఉద్యోగాలకు ఉపాధ్యాయ వృత్తికి చాలా వ్యత్యాసం ఉంటుందని, పిల్లల పట్ల ప్రేమతో, బాధ్యతతో వ్యవహరించిన ఉపాధ్యా యులకు ఏ ప్రాంతంలో ఉన్న సరైన గుర్తింపు ఉంటుందని అన్నారు. ఇతర పాఠశాలకు బదిలీ అయినప్పటికీ ఉన్న సమయంలో తాము చేసిన విద్యార్థి సేవలకు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బదిలీ అయి న సాధుల విజయ లత, తిరుపతి, రాజేందర్ లను శాలువాతో, మెమెం టోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బి. కవిత, స్వర్ణలత, తిరుమల, శోభారాణి, అమ్మ పాఠశాల చైర్ పర్సన్ స్వప్న, ఏంసి మాజీ చైర్మన్ మాధవి, ఆయాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు ఘన సన్మానం

**సూర్య-గోదావరిఖని**



జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పలువురు రైతులను రామగుండం లయన్స్ క్లబ్ అనుబంధ మగువ క్లబ్ వారు ఘనంగా సన్మానించి సత్కరించారు. పాలకుర్తి మండలం ఈసాలతక్కల్లపల్లి గ్రామంలోని రైతులను మగువ ప్రెసిడెంట్ గాలి సునీత ఆధ్వర్యంలో జరిగిన ఇట్టి సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకురాలు, లయన్స్ క్లబ్ మగువ కీలక సభ్యురాలు సోమారపు లావణ్య హాజరై మాట్లాడారు. ముందుగా రైతుల నుదుటిన కుంకుమ పెట్టి పూలదండలు, శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా సోమారపు లావణ్య మాట్లాడుతూ భారత దేశానికి రైతే రాజు అని, ఎండనక వాననకా తాను నమ్ముకున్న భూమి లో పంటపండిస్తూ దేశ ప్రజలకు ఆహారం అందించే గొప్ప వ్యక్తి అని చెప్పుకొచ్చారు. రైతుల దగ్గర నేరుగా పండిన పంట, కూరగాయలు, పండ్లు కొనుగోలు చేసే సమయంలో బేరం ఆడకుండా వారికి లాభం చేకూరే విధంగా సహకరించాలని కోరారు. భారతదేశ 5వ ప్రధానమంత్రి, భారతదేశపు రైతుల విజేత గా గుర్తింపుపొందిన చౌదరి చరణ్ సింగ్ చేసిన అనేక ఉద్యమాల వల్ల జమీందారీ చట్టం రద్దై, కౌలుదారీ చట్టం అమలులోకి వచ్చిందని తెలిపారు. రైతులకు బ్యాంక్ ఋణాలు అందించే విధానం ఆయన ద్వారానే ప్రవేశపెట్టబడిందని, రైతుల గురించి, వ్యవసాయరంగం గురించి అంతగా ఆలోచించి, వారి సమస్యల పరిష్కారానికి కృషిచేసిన చరణ్ సింగ్ సేవలకు గుర్తుగా చరణ్ సింగ్ జన్మదినోత్సవాన్ని జాతీయ రైతు దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మగువ ప్రతినిధులు సద్గుణ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల తొలగింపుపై న్యాయపరంగా పోరాడుతాం

**- మండల బిఆర్ఎస్ నాయకులు**

**సూర్య తంగళ్లపల్లి**



కస్బే కట్కూర్ గ్రామంలో 82 ఓట్లను తొలగించడానికి కుట్రలు జరుగుతున్నాయంటూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టి మాట్లాడిన నాయకులు.ఏకంగా 82 ఓట్లను అక్రమంగా తీసివేసే కుట్రకు కొందరు నాయకులు కుట్ర పన్నారు.సదరు ఓటర్లు ఇక్కడి స్థానికేలే వేరే దగ్గర ఉద్యోగాలు చేసుకుంటున్నారు,వాళ్ళ పార్టీకి ఓట్లు పడడం లేదని కుట్రతోనే 82 ఓట్లను తొలగించడానికి కుట్ర పన్నుతున్నారు,ఈ విషయమై ఆర్డీఓ, తహసీల్దార్ దగ్గరికి వెళ్ళినా పట్టించుకోవడం లేదు,ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నడుచుకోవడం మంచిది కాదు, ఓటు తీసివేయాలంటే ఓటరుగా నమోదైన వారికి ఫాం7 ఇస్తే తీసివేయడానికి వీలుంటుంది.రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఒక బీఎల్ఓ నోటీసులు ఇవ్వడం విడ్డూరంగా ఉంది,అందర్నీ తొలగిస్తే మనమే గెలుస్తామని కుట్ర పూరితంగా కొందరు వ్యవహరిస్తున్నారు.ఓట్ల తొలగింపుపై న్యాయపరంగా పోరాడుతాం.ఈ ధర్నా కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గజాబింకర్ రాజన్న,మాజీ సర్పంచ్ లు వలకొండ వేణు,గోపాల్ రావ్ మాట్ల మధు,బిఆర్ఎస్ నాయకులు అమర్ రావ్, జీవన్,శ్రీపాల్ రెడ్డి.సురేందర్ రెడ్డి,రాజశేఖర్ గౌడ్ ఉన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సూర్య పెగడపల్లి**

సైబర్ నేరాల పట్ల యువతి యువకులు అప్రమత్తంగా ఉండాలని పెగడపల్లి ఎస్సై సిహెచ్ రవికిరణ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో సోమవారం సైబర్ మోసాలు మూఢనమ్మకాలు, సామాజిక రుగ్మతలు, ట్రాఫిక్ నియమాలు, నూతన చట్టాల పై విద్యార్థులకు పోలీస్ కళాబృందం చె అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రవి కిరణ్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల మాయలో పడి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లయితే తక్షణమే 1930కి ఫిర్యాదు చేయాలని, కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించినట్లయితే పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు. అవగాహన కార్యక్రమం పోలీస్ కళాబృందం చే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు రజిత, స్నేహ పాల్గొన్నారు.

## విద్యార్థిని అభినందించిన జిల్లా విద్యాధికారి

**సూర్య జగిత్యాల**

రాష్ట్ర స్థాయి జాతీయ గణితం టాలెంట్ పరీక్ష లో ఖాజీపురా ప్రభుత్వ ఉన్నత పాఠశాల సఫూర ఫాతిమా పదవ తరగతి విద్యార్థిని మూడవ బహుమతి నగదు రూ.2000 పొందిన పొందింది.ఈ సందర్భంగా సోమవారం జగిత్యాల జిల్లా విద్యా శాఖా కార్యాలయంలో జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము విద్యార్థిని అభినందించారు. అలాగే ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.ఏ.రహీమ్, సమీయొద్దీన్, డా.టి.శ్రీనివాస్, ఖతీబ్, ఫాయిమ్, రాజ్ కుమార్, అజీజ్‌తో పాటు అందరు సిబ్బంది కూడా డి ఈ ఓ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## నీరాజనం కవితా సంకలనం ఆవిష్కరణ

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల కళాశ్రీ సాహితీ వేదిక సామాజిక మాధ్యమ సమూహ ప్రధాన సభ్యురాలు కవయిత్రి నీరజ చంద్రన్ రూపొందించిన నీరాజనం కవితా సంకలనాన్ని సోమవారం రోజున తిరుమల స్వామి వారి సన్నిధిలో మాతృమూర్తులచే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశ్రీ సమూహ ప్రతినిధులు కళాశ్రీ గుండేటి రాజు, అయిత అనిత, లక్కారాజు శ్రీ లక్ష్మీ, ఓదెల గంగాధర్, మాడిశెట్టి శ్రీనివాస్, పోపూరి మాధవి లత, నందిమల్ల మాధవి తదితరులు హర్షం వెలిబుచ్చారు.

## లేని చర్చిని ఉన్నట్టు చూపి నిధులు దుర్వినియోగం

**- అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన హిందూ సంఘాల నాయకులు**

**సూర్య జగిత్యాల**

లేని చర్చికి ప్రజా ప్రతి నిధుల నుండి ప్రోసి డింగ్ కాపీలు తీసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ హిందూ సంఘాల నాయకులు సోమవారం జగిత్యాలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. జగిత్యాల జిల్లా రాయపట్నం గ్రామంలో లక్షట్ పేట్ కు చెందిన అవునూరి యేసయ్య అన్యమత ప్రచారం చేస్తూ బలవంతపు మతమార్పిడు లకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని, గ్రామంలో లేనటువంటి చర్చి కొరకై ప్రజాప్రతినిధులను తప్పు ద్రోవ పట్టిస్తూ చర్చి నిర్మాణం కై ప్రొసైడింగ్ కాపీలను మంజూరు చేపించుకుంటు ప్రజలను ప్రజా ప్రతినిధులను మోసం చేస్తున్నడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అవు నూరి యేసయ్యపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కొరారు. ఈ కార్యక్ర మంలో విశ్వహిందూ పరిషత్, హిందు వాహిని నాయకులు వేముల సంతోష్, జిట్టవేణి అరుణ్ కుమార్, గొల్ల శ్రీకాంత్, ముక్కెర అంజి, ముక్కెర నరేష్, పిట్టల భీమ్, గోపతి ఏంజిత్, కంద్రపు రమేష్, జోగనిపల్లి వెంకటేష్, అక్కల వేణు, గోపతి చంద్రయ్య పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర దొంగల ముఠా సభ్యురాలి అరెస్ట్

**- 31 తులాల బంగారు ఆభరణాలు స్వాదీనం**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని పాత బస్ స్టాండ్ సమీపంలో ఈ నెల 16 న జగిత్యాల రూరల్ మండలం తక్కళ్లపల్లికి చెందిన మిట్టపల్లి జలజ బ్యాగు నుండి 38 తులాల బంగారు ఆభరణాలు దొంగిలించిన అంతర్ రాష్ట్ర ముఠా సభ్యుల్లో ఓ మహిళ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ తెలిపారు. సోమవారం డి ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మహారాష్ట్ర లోని నాగ్ పూర్ రామేశ్వరి టోలి ఏరియా కు చెందిన హత్గాడే కాంత, స్వప్న మిథున్ లాండే, హత్గాడే గుజాన, సంజన నాడేలు ముఠాగా ఏర్పడి బస్ స్టాండ్ ప్రాంతాల్లో దొంగతనాలు చేస్తుంటారు. అనంతరం నలుగురు నాలుగు దిక్కులకు విడిపోయి అంతా ఒక దగ్గర కలుసుకుని దొంగిలించిన సొత్తు పంచుకుంటారు. ఈ నెల 16 న జగిత్యాలలో బాధితురాలి బ్యాగులో నుండి 38 తులాల బంగారు ఆభరణాలు దొంగిలించి పరారయ్యారు.

## నారాయణ పాఠశాల ఆధ్వర్యంలో రైతు దినోత్సవ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదనీ వ్యవసాయం చేసి ఆహారాన్ని ముడి సరుకును పండించే వ్యక్తినే రైతు అని ప్రిన్సిపాల్ జిమోల్ అన్నారు.రైతు వ్యవసాయంలో నిమగ్నమై ఆహార పదార్థాల కోసం రేయింబవళ్లు శ్రమించి దేశానికి కూడుపెట్టే రైతే ప్రథమ పౌరుడని, ఎండ, వాన, చలికి తట్టుకొని దేశానికి వెన్నెముకల ఉండి తన జీవితాన్ని ధారపోస్తూఉంటాడని, తాను పండించిన పంటకు గిట్టుబాటు ధరను కల్పిస్తూ రైతుల బాగోగులకై ప్రత్యేక చట్టం తేవాలని కోరుతూ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, నారాయణ పాఠశాలలోని పిల్లలను పొలాలకు వెళ్లి రైతు ప్రాముఖ్యతను తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుమన్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రిస్మస్‌కు పిల్లల్ని పంపించండి

**- సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ముందు నిరసన**

**సూర్య వేములవాడ**

క్రిస్మస్ వేడుకలకు తమ పిల్లలను తీసుకువెళ్దామంటే గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తీసుకువెళ్లనివ్వడంలేదని వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్లో గల బోయినిపల్లి బాలుర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ముందు తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేశారు. బిసి సి సర్టిఫికెట్ ఉంటేనే క్రిస్మస్ వేడుకలకు పంపుతామని ఉపాధ్యాయులు చెప్తున్నారని మీడియాతో వాపోయారు. క్రిస్మస్ సెలవులపై ఇంకా అధికారుల ఆదేశాలు రాలేదని, విద్యార్థులను పంపడం కుదరదంటూ ఉపాధ్యాయులు పొంతన లేని సమాధానం చెబుతున్నారని వ్యాఖ్యానించారు. ఏడాదికి ఒకసారి వచ్చే క్రిస్మస్ వేడుకలకు తమ పిల్లలు ఎంతో సంతోషంగా తమతో పాల్గొనే విధంగా అధికారులు సెలవులు ఇవ్వాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

## పేదలకు ప్రభుత్వ పథకాలను అందజేయడమే లక్ష్యం

**- మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ**

**- 48 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కుల అందజేత**

**సూర్య ఇల్లంతకుంట**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా అర్హులైన పేదలకు లబ్ధి చేకూర్చాలన్నదే తమ లక్ష్యమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.సోమవరం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 48 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఆడపిల్లల తల్లిదండ్రులకు ఆర్థికంగా ఆదుకుంటున్నామన్నారు. ఈ పథకం ద్వారా రూ.1లక్ష 116ల సాయం వారి ఆర్థిక అవసరాలను కొంత మేరకు తీర్చగలుతున్నదని ఆయన చెప్పారు. ప్రభుత్వం అందించే సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎంఏ ఫారుఖ్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి.రాఘవ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య-మహేందర్ రెడ్డి, మాజీ ఎంపిపి వూట్కూరి వెంకటరమణారెడ్డి,పసుల వెంకటి, పార్టీ నాయకులు అంతగిరి వినయ్ కుమార్, ఎలగందుల ప్రతాప్, గుండ్రెడ్డి భరత్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్చరీ సబ్ జూనియర్ పోటీల నిర్వహణ

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో ఉమ్మడి కరీంనగ ర్ జిల్లా స్థాయి ఆర్చరీ సబ్ జూనియర్ పోటీలను అజ్మీర రాందాస్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ పోటీలలో కరీంనగర్,పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల బాలబాలికలు పాల్గొంటున్నారని,ఈ కాంపి టీషన్లో ఇండియన్ రౌండ్ 20 మీటర్లు, 30 మీటర్స్, రికర్వ్ 60-60 మీటర్లు, కాంపౌండ్ 50-50 మీటర్లు విభాగాలలో బాలబాలికలకు పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఇమ్మా నుయేల్ చర్చ్ గ్రౌండ్ లో తెలంగాణ మైనార్టీ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆదేశాల మేరకు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో తహ సిల్దార్ జయంత్ కుమార్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,ఏఎంసీ చైర్మన్ వేల్ముల స్వరూప తిరుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాల్గం ప్రవీణ్(టోనీ), జిల్లా పాస్టర్స్ ఉపాధ్యక్షులు జేమ్స్ రెడ్డి, వెంకట్ రెడ్డి,తంగళ్ళపల్లి మాజీ ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, మాజీ ఎంపీటీసీ బైర్జేని రాము, చెన్నమనేని ప్రశాంత్, మునిగెల రాజు, కాంగ్రెస్ నాయకులు, క్రిస్టియన్ పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చంద్ర సేన సహాయం

**సూర్య మెట్‌పల్లి**

పట్టణంలోని 21వ వార్డుకు చెందిన నిరు పేద కుటుంబ యజమాని మరణించగా దహన సంస్కారాలకు ఇబ్బంది పడుతుంటే చంద్ర సేన యూత్ సభ్యులు 12 వేల ఐదు వందల రూపాయలు సహాయం అందజేశారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటా మని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు జెట్టి లక్ష్మణ్, బొడ్డ ఆనంద్, పింజారి హరీష్, ఇలియాస్, వాసు తదితరులు పాల్గొన్నారు.